ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
శనివారం 06-06-2026 పేజీలు : 16

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి




17 పేజీలో...

# ఎత్తిపోతల పథకం పనుల పరిశీలన

- పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల నీటిపారుదల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి అన్ని చర్యలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి,జూన్ 5(విజన్ ఆంధ్ర) : పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల నీటిపారుదల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల పరిశీలన అనంతరం ఉదండాపూర్ రిజర్వాయర్ను పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన ఫోటో గ్యాలరీ మ్యాపున్ను ముఖ్యమంత్రి పరిశీలించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రధాన ట్రంక్‌లో ఉదండపూర్ జలాశయం 5వది మరియు దీని పనులు ప్యాకేజీ 16, ప్యాకేజీ 17 మరియు ప్యాకేజీ 18 అనే 3 ప్యాకేజీలలో చేపట్టబడ్డాయి. రూ. 7802.91 కోట్ల పనులకు గాను సుమారు రూ. 5126.59 కోట్ల (65.70%) పనులు పూర్తయ్యాయి. ఉదండపూర్ జలాశయం పూర్తి చేయడానికి అవసరమైన మిగిలిన పని (భౌతిక) రూ. 2675.91 కోట్లు మరియు ఇది జూలై 2027 నాటికి పూర్తవుతుంది. దక్షిణ ప్రధాన కాలువతో సహా ఈ జలాశయం కింద ఆయకట్టు 9,36,685 ఎకరాలు. ప్యాకేజీ 16: ఏజెన్సీ: మెస్సర్స్ ఎన్ఈసి– ఆర్వీఆర్ (జెవి), హైదరాబాద్ (జెవి)మొత్తం ప్యాకేజీ మొత్తం రూ. 4315.32 కోట్లు. చేసిన పని రూ. 3053. 29 కోట్లు (70.50%). మిగిలిన పని (భౌతిక) రూ. 1262.03 కోట్లు (29.50%). అవసరమైన మరియు సేకరించిన భూమి: 354 ఎకరాలు–26 గిట్స్ �డ 346 ఎకరాలు–20 గిట్స్. ప్యాకేజీ 17: ఏజెన్సీ: మెస్సర్స్ హెచ్ఈఎస్ – హర్ష (జేవీ), హైదరాబాద్. మొత్తం ప్యాకేజీ మొత్తం రూ. 736.08 కోట్లు.

చేసిన పని రూ. 501.74 కోట్లు (68.16%). మిగిలిన పని (భౌతిక) రూ. 234.34 కోట్లు (31.84%). అవసరమైన మరియు సేకరించిన భూమి: ఎసి 1678–03 జిటిఎస్ డ ఎసి 1667–19 జిటిఎస్. ప్యాకేజీ 18: ఏజెన్సీ: మెస్సర్స్ మెయిల్–హెస్ (జెవి), హైదరాబాద్. మొత్తం ప్యాకేజీ మొత్తం రూ. 2751.51 కోట్లు. చేసిన పని రూ. 1571.96 కోట్లు (57.13%).

మిగిలిన పని (భౌతిక) రూ. 1179.55 కోట్లు (42.86%).

అవసరమైన మరియు సేకరించిన భూమి: 3183 ఎకరాలు–26.5 గిగాహెర్ట్జ్. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి జూపల్లి కృష్ణారావు వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేలు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జి .మధుసూదన్ రెడ్డి, శంకర్, సంపత్, కాసిరెడ్డి నారాయణ రెడ్డి,మేగారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, సి.ఈ.ఎ.ఎస్.న్.రెడ్డి, సి.ఈ.విజయ్ భాస్కర్ రెడ్డి సీఈ రహీముద్దీన్, ఎస్ ఈ ఉదయ శంకర్ ఈ.ఈ.లు తదితరులు పాల్గొన్నారు

## నాటు సారా విక్రయాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

-9 లీటర్ల నాటుసారా,3 లీటర్ల బెల్లం పానకం సీజ్.
-ముగ్గురిపై కేసు నమోదు, 9 మంది అనుమానితుల బైండోవర్.
-వెల్లడించిన తాండూరు ఎక్సైజ్ ఇన్చార్జి సిఐ రాణి

13 పేజీలో...

## ప్రతి ఆటలో... గెలుపు ఓటములు సహజమే

- ఓటమిని అంగీకరించి, మరో విజయానికి నిజమైన సిద్ధం కావడమే క్రీడా స్ఫూర్తి కి నిదర్శనం
- ఎమ్మెల్యే కాలే యాదయ్య

13 పేజీలో...



## పుష్ప (డ్వాక్రా) గ్రూప్ నకిలీ సంతకాలతో లక్ష రుణం

-- గ్రూప్ సభ్యుల అనుమతి లేకుండా తీర్మానాలు..
-- సభ్యుల తిరుగుబాటుతో బయటపడిన వైనం
-- తీర్మాన పుస్తకములో పేజీలు గల్లంతు....

6 పేజీలో...

## మోత మోగిస్తున్న ప్రైవేట్ స్కూల్ ఫీజులు..!

17 పేజీలో...



# రైతులు అధైర్య పడకండి అండగా ఉంటాము

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 05, (విజన్ ఆంధ్ర) : రైతులు అధైర్య పడకండి అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం చిల్పూర్ మండలం కేంద్రం, నష్కల్ గ్రామంలోని ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల వద్ద నుంచి ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే నిర్దేశిత మిల్లులకు తరలించాలని, అదనపు లారీలు, ట్రాక్టర్ లు సమకూర్చుకోవాలని, హమాలీల కొరత తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో ఈరోజు, రేపు కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతీ కేంద్రంలో తగినంత మంది హమాలీలను నియమించి పని వేగవంతం చేయాలని అన్నారు. ధాన్యం తూకం 41 కేజీలకు వేయాలని, ఎక్కువ, తక్కువకు వేస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరామ్, తహసీల్దార్లు రాజేష్, రామానుజ చారి, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం మానేయండి ఆరోగ్యంగా జీవించండి

## ఎఫ్ ఆర్ఓలు బాబా ఖాదర్ , లక్ష్మీనారాయణ

జన్నారం, జూన్ 05 (విజన్ ఆంధ్ర) : ప్లాస్టిక్ వా డకాన్ని పూర్తిగా మానేసి ఆరోగ్యంగా జీవించాలని కవ్వాల్ పులుల అభయారణ్యంకు చెందిన జన్నా రం డివిజన్ లోని జన్నారం, ఇంధనపల్లి రేంజ్ ల అధికారులు ఎస్ కే బాబా ఖాదర్, లక్ష్మీనారాయణ లు సూచించారు. శుక్రవారం రోజున అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆయా రేంజుల పరిధి లో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి మండలకేం ద్రంలోని ఈఈసి సెంటర్ నుండి ఒకటవ నెంబర్ గేటు వరకు అదేవిధంగా ఇంధనపల్లి రేంజ్ కార్యా లయం ఆవరణలో ప్లాస్టిక్ ని తొలగించి ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల నేల, నీరు, గాలి కా లుష్యం అవుతుందని ప్లాస్టిక్ పూర్తిగా కరగడానికి వందల సంవత్సరాలు పడుతుందని తెలిపారు. పశువులు, అడవి జంతువులు, పక్షులు ప్లాస్టిక్ ను తిని ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ప్లాస్టిక్ తో కాలువలు,, డ్రైనేజీలు మూసుకుపోయి వరద లకు దారితీసే ప్రమాదం ఉందని నదులు, చెరువు లు, సముద్ర జీవ వ్యవస్థకు హాని కలుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ ను కాల్చినప్పుడు విషపూరిత వాయువులు విడుదలై మానవ ఆరోగ్యానికి హాని కరం చేస్తాయని సూక్ష్మ ప్లాస్టిక్ ఆహారం, తాగునీటి ద్వారా మన శరీరంలోకి చేరి ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని పర్యావరణ సమతుల్యత దెబ్బతిం టు జీవ వైవిధ్యం తగ్గుతుందని వివరించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు దూరంగా ఉండండి పర్యావర ణాన్ని కాపాడండి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా రేంజ్ ఎఫ్ ఎస్ ఓలు, ఎఫ్ బిఓలు, బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాల్లో మంటలార్పిన పోలీసు



భూపాలపల్లి జిల్లా : 5 మే (విజన్ ఆంధ్ర ) భూపాలపల్లి మండలం మొరంచపల్లి గ్రామ శివారులో సాయంత్రం పహారా నిర్వహిస్తున్న సమయంలో వ్యవసాయ భూములకు ఆనుకొని ఉన్న మొరంచ వాగు సమీపంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పంట వ్యర్థాలకు నిప్పంటించినట్లు గుర్తించడం జరిగింది. దీంతో మంటలు చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించే ప్రమాదం ఏర్పడింది. వెంటనే మా పోలీసు సిబ్బంది అప్రమత్తమై మంటలను అదుపులోకి తీసుకువచ్చి, పెద్ద ప్రమాదం సంభవించకుండా నివారించాము. ఈ ఘటన పై భూపాలపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగినది. దీనికి కారణమైన వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ప్రజలందరికీ విజ్ఞప్తి ఏమనగా, పంట కోతల అనంతరం మిగిలిన పంట వ్యర్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్చవద్దు. ఇటువంటి చర్యల వల్ల అగ్నిప్రమాదాలు సంభవించి ప్రాణ, ఆస్తి నష్టాలు కలిగే అవకాశం ఉంది. ఇటీవల రేగొండ మండలంలో పంట వ్యర్థాలను కాల్చే క్రమంలో జరిగిన అగ్నిప్రమాదంలో వృద్ధ దంపతులు దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన విషాద సంఘటనను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి.

వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం వల్ల పర్యావరణానికి హాని కలగడమే కాకుండా సమీపంలోని పంటలు, చెట్లు, విద్యుత్ స్తంభాలు, నివాస ప్రాంతాలు మరియు అటవీ ప్రాంతాలకు కూడా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. కావున రైతులు మరియు ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి ఇటువంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించడమైనది. అగ్నిప్రమాదాలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీస్ స్టేషన్‌కు ఫైర్ స్టేషన్ కి సమాచారం అందించగలరు అని భూపాలపల్లి పట్టణ సిఐ, డి. నరేష్ కుమార్ తెలిపినారు.

# సైడ్ కాలువ కట్టారు... కానీ మురుగు నీటికి దారి మరిచారు..!

## ముత్యాలంపాడు ఎక్స్ రోడ్డు వద్ద దుర్వాసనతో ప్రజల ఇబ్బందులు.



టేకులపల్లి, జూన్ 05 (విజన్ ఆంధ్ర) : టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు ఎక్స్ రోడ్డు గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన సైడ్ కాలువ ప్రస్తుతం ప్రజలకు ఉపయోగపడాల్సింది పోయి ఇబ్బందులకు కారణమవుతోంది. కాలువ నిర్మాణం చేపట్టినప్పటికీ మురుగు నీరు వెళ్లేందుకు సరైన అవుట్‌లెట్ లేదా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడంతో మురికి నీరు కాలువలోనే నిల్వ ఉండిపోతోంది. ఫలితంగా కాలువ అంతా చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతోంది.

స్థానికుల కథనం ప్రకారం కాలువ నిర్మాణం పూర్తయినప్పటి నుంచి మురుగు నీరు సక్రమంగా పారకుండా ఒకేచోట నిలిచిపోతోందని, వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిల్వ ఉన్న మురుగు నీటిలో దోమలు, క్రిమికీటకాలు అధికంగా పెరుగుతుండటంతో డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. కాలువ పక్కనే దుకాణాలు, నివాస గృహాలు ఉండటంతో దుర్వాసన కారణంగా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు కాలువలో పేరుకుపోవడంతో నీటి ప్రవాహం పూర్తిగా నిలిచిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కాలువకు సరైన ప్రణాళిక లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు వెంటనే స్పందించి కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు మురుగు నీరు సాఫీగా వెళ్లేలా శాశ్వత పారుదల మార్గాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు సమస్యను పరిష్కరించకపోతే ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని ప్రజలు హెచ్చరించారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహణ



భూపాలపల్లి జిల్లా : 5 మే ( విజన్ ఆంధ్ర ) భూపాలపల్లి సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కేటికే 8 ఇంక్లైన్, రెస్క్యూ స్టేషన్ దగ్గర నిర్వహించిన కార్యక్రమాలలో ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల పెంపకం, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ వంటి చర్యలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో అమలు చేయాలని సూచించారు.

కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించడం, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడంతో పాటు ప్రకృతి సంరక్షణకు అందరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం సందర్భంగా కేటీకే 8 ఇంక్లైన్ లో జి ఎం స్వయంగా వెయ్యి మొక్కలని నాటడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిఎం క్వాలిటీ ఆర్ జి రీజియన్ మజుందార్, కెటికె ఓసి త్రీ ప్రాజెక్ట్ అధికారి బిక్షమయ్య, ఏ జి ఎం (×జుణ) జోతి, ఏజీఎం సివిల్ రవికుమార్, ఏరియా రక్షణాధికారి మాటూరి రవీందర్, డీజీఎం క్వాలిటీ కృష్ణ ప్రసాద్, ఏరియా సర్వే అధికారి శైలేంద్ర కుమార్, ఏరియా పర్యావరణ అధికారి పోషమల్లు, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఇతర ఉన్నత అధికారులు, జి ఎం ఆఫీస్ సిబ్బంది, రెస్క్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## చదువును ఎవరు దొంగిలించలేరు చదువుకుంటే బంగారు భవిష్యత్ ఉంటుంది – :గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు

భూపాలపల్లి జిల్లా జూన్ 05 (విజన్ ఆంధ్ర ) మహాదేవపూర్ లో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని గరిగె రిఖిత రాజ పరీక్షల్లో 561/600 మార్కులు సాధించి, బాసర రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం – ట్రిపుల్ ×ఐలో సీటు సాధించింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ కోట రాజబాబు గారు ఆమెను శాలువాతో సన్మానించి ఘనంగా అభినందించారు. రిఖిత ప్రతిభను కొనియాడుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు చేరాలని ఆకాంక్షించారు.

## అందరూ మొక్కలు నాటాలి, పర్యావరణాన్ని కాపాడాలి అదనపు జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీమతి జి.అఖిల



భూపాలపల్లి జిల్లా జూన్ 05 ( విజన్ ఆంధ్ర ) : పర్యావరణాన్ని కాపాడితే అది మనల్ని కాపాడుతుంది అని అదనపు జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీమతి జి.అఖిల అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అతిథిగా హాజరైన జడ్జి గారు మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి తమ తమ పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్కను నాటాలని వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆకుల రాములు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సృజన కుమారి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పి. శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

## కంపు కొడుతున్న మురికి కాలువలు పట్టించుకోని గ్రామ సర్పంచ్ అధికారులు..

భూపాల పల్లి జిల్లా రేగొండ జూన్ 5 (విజన్ ఆంధ్ర )రేగొండ మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుకు సంబంధించిన పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారి ప్రక్కనగల మురికి కాలువ స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు అధికారులు పట్టించుకోకపోవడంతో కాలువలో చెత్త పేరుకుపోయి చుట్టుపక్కల ఇండ్లకు దోమలు వ్యాపించి కాల్వ ప్రక్కన గల కుటుంబాల పరిస్థితి అధ్వానంగా తయారయింది రేగొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచుకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పంచాయతీ అధికారులు కానీ సర్పంచి కానీ కాలువ విషయం పట్టించుకోవడం లేదు. రేగొండ మేజర్ గ్రామపంచాయతీలో పన్నులు వసూలు చేస్తున్న సర్పంచ్ కార్యదర్శి మరియు మండల అధికారులు పట్టించుకోకపోవడంలో అంతర్యేయమని ప్రజలు వాపోతున్నారు. స్థానిక సబ్ స్టేషన్ నుండి విక్టరీ స్కూల్ వరకు సైడ్ కాలువ లో చెత్త పేరుకుపోయి దోమలు తీగలు వివిధ రకాల పురుగులు స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురిచే గురి చేస్తున్న స్థానిక సర్పంచి కార్యదర్శి గాని పట్టించుకోవడం ఏమిటని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా మండల అధికారులు జోక్యం చేసుకొని స్థానిక సర్పంచి మరియు అధికారులు పట్టించుకోని సమస్యలను సాల్వ్ చేయాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు లేని పక్షంలో మూకుమ్మడిగా ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తారని కూడా ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## పర్యవరణం ఆరోగ్యంగా వుంటేనే మానవ జీవితం సురక్షితం

### హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్

జన్నారం, జూన్ 05 (విజన్ ఆంధ్ర) : పర్యవరణం ఆరోగ్యంగా వుంటేనే మానవ జీవితం సురక్షితంగా వుంటుందని హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్ అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారంరోజున జన్నారం మం డలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఉన్నతాధికారు ల ఆదేశాల మేరకు హెల్త్ అసిస్టెంట్ కమలాకర్ ఆ ధ్వర్యంలో ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పులు, అడవుల నరికివేత, నీటి కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థా లు, జీవవైవిధ్య క్షీణత వంటి అనేక పర్యావరణ స మస్యలను ప్రపంచం ఎదుర్కొంటోందని ఈ సమ స్యల ప్రభావం మానవ జీవనంపై తీవ్రంగా పడు తోందని అసమయ వర్షాలు, అధిక ఉష్ణోగ్రతలు వం టి ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్నాయని అన్నా రు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి వ్యక్తి పాత్ర ఎం తో కీలకమని మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియో గాన్ని తగ్గించడం, నీటిని పొదుపుగా వినియోగించ డం, వ్యర్థాల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని సూచించా రు. పర్యావరణం ఆరోగ్యంగా ఉంటేనే మానవ జీ వితం సురక్షితంగా ఉంటుందని భవిష్యత్ తరాల కు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు, పచ్చని ప్రకృతిని అందించాలంటే ప్రతి ఒక్కరూ పర్యావర ణ పరిరక్షణను తమ బాధ్యతగా భావించి పచ్చటి మొక్కలు పెంచుతూ ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయ లని కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వై ద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌కు ఘన సన్మానం

### - తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



బోనకల్, జూన్ 05(విజన్ ఆంధ్ర) : బోనకల్ మండల నూతన తహసీల్దార్‌గా సిహెచ్ సుధాకర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బోనకల్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. మండల ప్రజలకు మెరుగైన పరిపాలన అందిస్తూ, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులు కోరారు. ప్రజలకు

అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులు ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా పనిచేయాలని ఆకాంక్షించారు. నూతన తహసీల్దార్ సేవా దృక్పథంతో పనిచేస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు.

## జోర్ధార్ గ కొనసాగిన శ్రీనిమిషంభ ఆలయంలో పూజలు అన్నదానం

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి )జూన్ 05:– నిజామాబాదు జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలోని 524 సంవత్సరాల నుండి కొలువై ఉన్న శ్రీ నిమిషంభ ఆలయంలో శుక్రవారం వారం రోజు అమ్మ వారికి అభిషేకం, పూజల అనంతరం అన్నదానం జరిగింది. ఈ రోజు ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాలా, మెదక్ నుండి భక్తులు హాజరై అమ్మవారికి ఒడి బియ్యాలు సమర్పించుకున్నారు.

“అలకొండ పురి రమ్య నగై: నవబి రావృతా !తత్రేషా తు మహాదేవి నిమిషాంబా ప్రతిష్ఠితా!! (తొమ్మిది ఏతైనా నల్ల రాల్ల కొండల చేత చుట్టబడి ఉన్న అందమైన అల్లకుండ,వల్లకొండ, ఏబాల్కొండ అనే గ్రామంలో మహా శక్తి అయిన శ్రీ నిమిషంబ దేవత పూర్వమునుండే కుల గురువైన కీ,, శే,,వారసుల నుండే నిత్య నైవేద్యం పూజలు అందు కుంటుంది.) ఈ ఆలయంలో ప్రతి నెల మొదటి శుక్రవారం అన్నదానంలో భాగంగా జూన్ నెల మొదటి శుక్రవారం టోకెన్ నెం (77) తేదీ 05- 06 2026 నిజామాబాదు జిల్లా భీంగల్ కు చెందిన బ్రహ్మ రౌతు సుజాత, రాధాకిషన్ కుమారుడు బి.తరుణ్ కుమార్ వర్మ, ఆర్మూర్ కు చెందిన నాంపల్లి మౌనిక, విజయ్ కుమార్ దత్త పుత్రిక వాణి తో శ్రీ నిమిషంబ దేవి ఆలయంలో మొట్ట మొదటి వివాహ సందర్భంగా అన్నదానం చేసారు.

**అన్న దానానికి ఖాళీలు**

2026, జూలై నుండి 2026 డిసెంబర్ వరకు ప్రతి నెల మొదటి శుక్రవారాల్లో అన్నదానం చేయాలనుకు నే కుటుంబాలు తమ కుటుంబ పేర్లు, గోత్రాలు మరియు కుటుంబ సమూహ ఫోటోలతో 9666759297 నంబ ర్‌కు ఫోన్ చేసి టోకెన్ నంబర్ పొందాలని ఆలయ సేవకులు బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు కోరారు. అన్న దానం మహాదానం,నిత్యం చేస్తే పుణ్యఫలం, అన్నం లేనివారికి, దానం చేయడం మానవ ధర్మం ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం నిత్యం దేవుని సేవించడం ఒకటే అని ఆలయ సేవకులు బి. ఆర్. నర్సింగ్ రావుఈ సందర్భంగా భక్తులకు వివరించారు.

**కనపడటం లేదు**

నేడు కలియిగా ప్రభావంతో శక్తి స్వరూపమైన స్త్రీలు హిందూ సంప్రదాయాలతో కనపడటం లేదు,పూర్వం రోజుల్లో మన నారి మణులు నుదుటన గుండ్రటి ఆకారంలో కుంకుమ బొట్టు, కల్లకు కాటిక, తలలో పూలు, అంద మైన వాలు జడ, చేతులకు గాజులు, ఒళ్ళు నిండా చీర, జాకెట్,కాళ్లకు మట్టేలు, ఉండేదని, నేటి స్త్రీలు నుదుటిన కని... కనిపించని చిన్న టికిల్ బొట్టు, పెదవులకు లిప్టిక్,తల వెంట్రు కలు విరబూసిన వెంట్రుకలు, ఒళ్ళు కనిపించే విధంగా రెడీ మేడ్ వస్త్రా లను ధరించి ఆలయాల్లోకి వస్తే ఆలయంలోకి ప్రవేశం లేదని తేల్చి చెప్పారు. ఈ రోజు జరిగిన పూజ కార్యక్ర మంలో నిజామా బాదు, నిర్మల్, ప్రాంతాల భక్తులు హాజరైనారు.

**ఈ క్షేత్రానికి ఏలా చేరుకోవాలి**

నిజామాబాద్ జిల్లా బాల్కొండలో కొలువై ఉన్న శ్రీ నామిషంభ దేవి హైదరాబాద్ పట్టణానికి 200 కిలోమీటర్ దూరంలో హైదరా బాద్ – నాగపూర్ జాతీయ రహదారి పై బాల్కొండ ఉంది. అతి సమీ పంలో ఆసియ ఖండం లో నే వెడల్పు అయినా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ 8 కి.మీ. దూరంలో కలదు. పవిత్ర శక్తి పీఠాలలో ఉత్తమ మైన శక్త. స్వరూపిణి అయిన శ్రీ నిమిషంబ దేవి అమ్మ వారిని దర్శించుకుని జీవన ముక్తి పోదాలని అసిసద్దామా ....మరి.

# ప్రీ ప్రైమరీ స్కూళ్లలో ఉద్యోగాలు

దుద్యాల్, జూన్ 05(విజన్ ఆంధ్ర ):ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్, ఆయా పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు వీజూ శంకర్ తెలిపారు. టీచర్ పోస్టుకు ఇంటర్, ఆయా పోస్టుకు 7వ తరగతి అర్హత వయసు 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాల లోపు ఉండాలని

ఈసీఈ, డీఈడీ చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు ఆసక్తి గలవారు ఈ నెల 9వ తేదీలోగా చిల్ముల్ మైల్వార్, దుద్యాల్, హకీంపేట్, కుదురుమల్ల, పోలేపల్లి పాఠశాలల హెచ్ఎంలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

బోథ్, జూన్ 5 (విజన్ ఆంధ్ర) : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కుంభ సందీప్ అన్నారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం మండల న్యాయ సేవాధికార సంస్థ బోథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ముందుగా ఆయన ఆదిలాబాద్ జిల్లాలోనే ప్రఖ్యాత పొచ్చెర జలపాతం వద్ద మొక్కను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి హాని తలపెట్టే కార్యక్రమాలకు దూరంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలను నాటాలని కోరారు. నాటిని ప్రతి మొక్కను సంరక్షించి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ పంద్రం శంకర్, న్యాయవాదులు కుమ్మరి విజయ్ కుమార్, జమీర్ అహ్మద్ ఖాన్, ఎస్.మహేష్, ఎఫ్ బిఓ వసంత్, ఫారెస్ట్ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



కుల్కచర్ల, జూన్, 05 (విజన్ ఆంధ్ర) : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని కుల్కచర్ల ఎంపీడీవో రామకృష్ణ నాయక్ తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో మాట్లాడుతూ... పర్యావరణ సమతుల్యత ఏర్పాడాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఒక మొక్కను నాటి సంరక్షించాలన్నారు. అంతేకాకుండా చెత్తను ఎక్కపడితే అక్కడ పారబోయరాదని సూచించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ముజాహిద్ పూర్ సర్పంచి చంద్రభూపాల్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.


# ప్రీ ప్రైమరీ స్కూళ్లలో ఉద్యోగాలు

దుద్యాల్, జూన్ 05(విజన్ ఆంధ్ర ):ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్, ఆయా పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు వీజూ శంకర్ తెలిపారు. టీచర్ పోస్టుకు ఇంటర్, ఆయా పోస్టుకు 7వ తరగతి అర్హత వయసు 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాల లోపు ఉండాలని

ఈసీఈ, డీఈడీ చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు ఆసక్తి





గలవారు ఈ నెల 9వ తేదీలోగా చిల్ముల్ మైల్వార్, దుద్యాల్, హకీంపేట్, కుదురుమల్ల, పోలేపల్లి పాఠశాలల హెచ్ఎంలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.


# హుస్నాబాద్ జేఏసీ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మ దగ్ధం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 5 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం రోజున నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ద్రోహి పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మ దగ్ధం చేసారు. జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో తెలంగాణ లో మోదీ నుండి బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతల వాఖ్యలు తెలంగాణ ప్రజలను, ఉద్యమాలను అవమాన పరిచే విధంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలను అవమాన పరిచే విధంగా తెలంగాణ వాళ్ళ దిష్టి తగిలి కోస్తాంధ్ర వాళ్ళ కొబ్బరి చెట్లు మాడిపోయాయని అనడం దుర్మార్గం అని అన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు గడిపే మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ ద్రోహులు తెలంగాణను ఆగం చేస్తున్నారని, గద్దర్ ను అవమాన పరుస్తున్నారని అన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు గాదెపాక రవీందర్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సీమాంధ్ర పెట్టుబడి దారులే నడిపిస్తున్నారని, వారి కుట్రలు ఇక నడువవని అన్నారు. ఈ కార్యక్రమం లో జేఏసీ కో కన్వీనర్లు మేకల వీరన్న యాదవ్, డ్యాగల సారయ్య,కోహెడ కొమురయ్య,ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, నాంపల్లి సమ్మయ్య,మండల జంపన్న, చెప్యాల ప్రకాశ్, వేముల జగదీశ్, తొందూరి ఎల్లయ్య, జంగ విజయ, గూడ పద్మ, అక్బర్, పెట్టెం కుమారస్వామి, కొంగల రాంచంద్రరెడ్డి, రమేష్ యాదవ్, యాదగిరి, మాట్ల వెంకటస్వామి, కండె సుధాకర్, పొన్నాల వినోద్, ఎదులాపురం తిరుపతి, బసిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, లింగచారీ, ఐలయ్య భిక్షపతి నిర్మల మ్యాక రమేష్, మ్యాకల సమ్మయ్య, దుర్గం రవీందర్, లింగ మూర్తి, రామక్క పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి

పెద్ద శంకరంపేట్: జూన్ 5: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పెద్ద శంకరంపేట్ తాసిల్దార్ నారాయణ, ఎంపీడీవో క్రాంతి కుమార్, ఎస్సై ప్రవీణ్ రెడ్డి, అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పెద్ద శంకరంపేట్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై పోలీస్ సిబ్బంది. తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో తాసిల్దార్ ఎంపీడీవో. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి షర్ఫుద్దీన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శోభారాణి ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ సామాజిక బాధ్యత అని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించుకోవాలని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడాలని. మొక్కలను నాటాలని. ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకోవాలని సూచించారు.. ఈ



కార్యక్రమంలో పేట ఎంపీవో జాకీర్ హుస్సేన్. ఈజీఎస్ ఏపీవో సంతోష్ కుమార్ ఈసీ నవాజుద్దీన్. పెద్ద శంకరంపేట్ పర్యావరణ గతి విధి బాధ్యులు శైలేష్ .. పడాల యశోద ర్.. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యవరణం ఆరోగ్యంగా వుంటేనే మానవ జీవితం సురక్షితం

## హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్

జన్నారం, జూన్ 05 (విజన్ ఆంధ్ర) : పర్యవరణం ఆరోగ్యంగా వుంటేనే మానవ జీవితం సురక్షితంగా వుంటుందని హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్ అన్నారు.అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారంరోజున జన్నారం మం డలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఉన్నతాధికారు ల ఆదేశాల మేరకు హెల్త్ అసిస్టెంట్ కమలాకర్ ఆ ధ్వర్యంలో ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవ గాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పులు, అడవుల నరికివేత, నీటి కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థా లు, జీవవైవిధ్య క్షీణత వంటి అనేక పర్యావరణ స మస్యలను ప్రపంచం ఎదుర్కొంటోందని ఈ సమ స్యల ప్రభావం మానవ జీవనంపై తీవ్రంగా పడు తోందని అసమయ వర్షాలు, అధిక ఉష్ణోగ్రతలు వం టి ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్నాయని అన్నా రు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి వ్యక్తి పాత్ర ఎం తో కీలకమని మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియో గాన్ని తగ్గించడం, నీటిని పొదుపుగా వినియోగించ డం, వ్యర్థాల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని సూచించా రు. పర్యావరణం ఆరోగ్యంగా ఉంటేనే మానవ



జీ వితం సురక్షితంగా ఉంటుందని భవిష్యత్ తరాల కు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు, పచ్చని ప్రకృతిని అందించాలంటే ప్రతి ఒక్కరూ పర్యావర ణ పరిరక్షణను తమ బాధ్యతగా భావించి పచ్చటి మొక్కలు పెంచుతూ ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయ లని కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వై ద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చింతకుంటపల్లి గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని గ్రామ సర్పంచ్ పోచమని రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు

విజన్ ఆంధ్ర కేశంపేట 06 మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామంలో చింతకుంటపల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మై భారత్ రంగారెడ్డి జిల్లా సహకారంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ పంచాయతీ కార్యదర్శి మురళి యూత్ సభ్యులు కుమ్మరి రాజు కొండల్ రెడ్డి చరణ్ మల్లేష్ యాదవ్ మధు శ్రీకాంత్ మై భారత్ ప్రతినిధి శ్రీశైలం పాల్గొన్నారు,

# ఈసం కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

కారేపల్లి,జూన్ 5 (విజన్ ఆంధ్ర) : ఈసం కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఈసం లక్ష్మీనరసు మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,గుడిపూడి తిరుమలరావులు అన్నారు.రేకులగూడెం గ్రామ సర్పంచ్ ఈసం మూతి వీరస్వామి అన్నయ్య లక్ష్మీ నర్సు ఇటీవల మృతి చెందగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి తమ ప్రగాడ సానుభూతిని తెలిపారు.మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని,ఎమ్మెల్యే తమ కుటుంబానికి చేదోడు వదోడుగా నిలుస్తారని అన్నారు.పరామర్శించిన వారిలో జక్కుల కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# ఈసం కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

కారేపల్లి,జూన్ 5 (విజన్ ఆంధ్ర) : ఈసం కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఈసం లక్ష్మీనరసు మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,గుడిపూడి తిరుమలరావులు అన్నారు.రేకులగూడెం గ్రామ సర్పంచ్ ఈసం మూతి వీరస్వామి అన్నయ్య లక్ష్మీ నర్సు ఇటీవల మృతి చెందగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని,ఎమ్మెల్యే తమ కుటుంబానికి చేదోడు వదోడుగా నిలుస్తారని అన్నారు.పరామర్శించిన వారిలో జక్కుల కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

ఈసం కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

కారేపల్లి,జూన్ 5 (విజన్ ఆంధ్ర) :ఈసం కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఈసం లక్ష్మీనరసు మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,గుడిపూడి తిరుమలరావులు అన్నారు.రేకులగూడెం గ్రామ సర్పంచ్ ఈసం మూతి వీరస్వామి అన్నయ్య లక్ష్మీ నర్సు ఇటీవల మృతి చెందగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని,ఎమ్మెల్యే తమ కుటుంబానికి చేదోడు వదోడుగా నిలుస్తారని అన్నారు.పరామర్శించిన వారిలో జక్కుల కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# భవిష్య భారత్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం

బోనకల్ ,జూన్ 05( విజన్ ఆంధ్ర) : మండల పరిధిలో రాయన్నపేట గ్రామంలో ఎస్బిఐ బ్యాంక్ వారి సహకారంతోటి భవిష్య భారత్ సేవ ప్రాజెక్టులలో భాగంగా శుక్రవారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణం దినోత్సవ ప్రాముఖ్యతను తెలిపి మొక్కలు నాటడం జరిగింది .ప్రతి ఒక్కరు విధిగా ప్రపంచ పర్యావరణాన్ని కాపాడుకోవాలని సర్పంచ్ గారు మాట్లాడడం జరిగింది రాయనపేట కలకోట చెరువు కుడి కాలవ కర్నాటి అనిల్ కుమార్ నుండి జీడుగు దణమూర్తి పొలం వరకు కాలువ పునర్నిర్మాణం మరియు మరమ్మత్తుల కొరకై ఈరోజు భూమి పూజ నిర్వహించడం జరిగింది భవిష్య భారత్ వారు గ్రామాల్లో నిర్వహిస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు సేవలు గురించి మేనేజర్ గుంజి శ్రీనివాస్, మాట్లాడడం జరిగింద ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ కర్నాటి రాంకోటేశ్వరావు , ఉప సర్పంచ్ మరియు మాజీ సర్పంచ్ ప్రేమ్ కుమార్ గారు భవిష్య భారత్ కోఆర్డినేటర్స్ చింతమాల పావయ్య మరియు సంచర్ల వెంకటేశ్వరావు రైతులు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# హుస్నాబాద్ జేఏసీ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మ దగ్ధం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 5 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం రోజున నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ద్రోహి పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మ దగ్ధం చేసారు. జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో తెలంగాణ లో మోదీ నుండి బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతల వాఖ్యలు తెలంగాణ ప్రజలను, ఉద్యమాలను అవమాన పరిచే విధంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలను అవమాన పరిచే విధంగా తెలంగాణ వాళ్ళ దిష్టి తగిలి కోస్తాంధ్ర వాళ్ళ కొబ్బరి చెట్లు మాడిపోయాయని అనడం దుర్మార్గం అని అన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు గడిపే మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ ద్రోహులు తెలంగాణను ఆగం చేస్తున్నారని, గద్దర్ ను అవమాన పరుస్తున్నారని అన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు గాడిపాక రవీందర్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సీమాంధ్ర పెట్టుబడి దారులే నడిపిస్తున్నారని, వారి కుట్రలు ఇక నడవవని అన్నారు. ఈ కార్యక్రమం లో జేఏసీ కో కన్వీనర్లు మేకల వీరన్న యాదవ్, ద్యాగల సారయ్య,కోహెడ కొమురయ్య,ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, నాంపల్లి సమ్మయ్య,మండల



జంపన్న, చెప్యాల ప్రకాశ్, వేముల జగదీశ్, తొందూరి ఎల్లయ్య, జంగ విజయ, గూడ పద్మ, అక్బర్, పెట్టెం కుమారస్వామి, కొంగల రాంచంద్రారెడ్డి, రమేష్ యాదవ్, యాదగిరి, మాట్ల వెంకటస్వామి, కండె సుధాకర్, పొన్నాల వినోద్, ఎదులాపురం తిరుపతి, బసిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, లింగచారీ, ఐలయ్య భిక్షపతి నిర్మల మ్యాక రమేష్, మ్యాకల సమ్మయ్య, దుర్గం రవీందర్, లింగ మూర్తి, రామకృతదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి జిల్లా జూన్ 05( విజన్ ఆంధ్ర ) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మైసమ్మ ఆలయం, ప్రధాన రహదారి పక్కన అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరై అధికారులతో కలిసి మొక్కలు నాటారు.

అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే మొక్కల పెంపకం అత్యంత అవసరమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో, వర్షపాతం పెరగడంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పర్యావరణానికి విఘాతం కలిగితే ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితులు ఏర్పడి అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా మొక్కలు నాటాలి

## -అటవీ శాఖ రేంజర్ స్వాతి

కాటారం,జూన్ 5 (విజన్ ఆంధ్ర): పర్యావరణ పరిరక్షణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరు ఇంటింటా మొక్కలు నాటాలని కాటారం రేంజ్ అటవీ శాఖ క్షేత్రాధికారి జె స్వాతి కోరారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ప్రతాపగిరి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజా పాలన ప్రణాళిక కార్యాచరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ప్రతాపగిరి గ్రామంలో అటవీశాఖ సిబ్బంది గ్రామపంచాయతీ ఆవరణలో సామూహికంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రేంజర్ స్వాతి మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణ ముఖ్యమని పేర్కొన్నారు. వన్యప్రాణుల వధ కోసం కరెంటు తీగలు ఉచ్చులు వేయకుండా అటవీ శాఖకు సహకరించాలని కోరారు. అడవులను కలప కోసం చెట్ల నరికివేతను నిలువరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతాపగిరి సర్పంచ్ ఊర వెంకటేశ్వరరావు, అటవీశాఖ సెక్షన్ డిఆర్ఓ సురేందర్, యామనపల్లి సెక్షన్ డిఆర్ఓ ఝాన్సీ రాణి,



దామరకుంట సెక్షన్ ఎఫ్ ఎస్ ఓ చంద్రశేఖర్, చింతకాని సెక్షన్ ఎఫ్ఎస్ఓ సోనీ కిరణ్, కాటారం రేంజ్ అటవీ బీట్ అధికారులు రాజేందర్, సంజీవ్, మొయిద్దీన్, హరీష, మోనా కౌసర్, బేస్ క్యాంపు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య

మందమర్రి, విజన్ ఆంధ్ర (జూన్ 5) : మద్యానికి బానిసై ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని సండ్రపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం సండ్రపల్లి గ్రామానికి చెందిన ఎదుల రాజ్ కుమార్ (28) తీవ్ర మనస్థాపానికి లోనై గురువారం రాత్రి గ్రామంలోని వేప చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుని తల్లి ఎదుల లస్మక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

మందమర్రి/రామకృష్ణాపూర్,విజన్ ఆంధ్ర (జూన్ 5) : పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతగానో దోహదపడతాయని క్యాతన్ పల్లి మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి,వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత,వార్డు కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది వివిధ రకాల మొక్కలు నాటారు. ప్రాణవాయువును అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.

# మర్యాద పూర్వకంగా కలెక్టర్ రాహుల్ శర్మ ను కలిసిన జిల్లా రవాణాశాఖ అధికారి వెంకన్న



భూపాలపల్లి జిల్లా జూన్ 05 (విజన్ ఆంధ్ర ) ర వాణా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వెంకన్న శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను ఐడిఓసి కార్యాలయంలో కలిసి మొక్కను అందజేశారు. భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ సంధాని జగిత్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జగిత్యాల జిల్లాలో సేవలందిస్తున్న వెంకన్నను భూపాలపల్లి జిల్లాకు నియమించారు. ములుగు జిల్లా నుండి బదిలీపై వచ్చిన ఎంవిఐ శ్రీనివాస్ కూడా జిల్లా కలెక్టర్ కు మొక్కను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ సుందర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు జనగణన సర్వేకు సహకరించాలి

## -తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



తాండూరు, జూన్ 5 (విజన్ ఆంధ్ర): ప్రతి పౌరుడు జనగణన సర్వేకు సహకరించాలని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ కోకాపేట లోని తన నివాసంలో ఎన్యూమరేటర్లకు 2026 జనగణనకు సహకరించి వివరాలు నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పౌరుడు 2026 జనగణన సర్వే సిబ్బందికి సహకరించి జన గణన సర్వేలో తమ వివరాలు నమోదు చేయించుకోవాలని కోరారు.

# తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ గనుల్లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



మల్హర్ , జూన్ 5 విజన్ ఆంధ్ర : భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తాడిచెర్ల-1 ఓపెన్ కాస్ట్ మైన్ అధికారులు పిలుపునిచ్చారు. శుక్రవారం జూన్ 05 న ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మైన్ ప్రాంగణంలో పచ్చదనం పెంపొందింపు, ప్రకృతి సంపదల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి కేవీఎస్ఎన్ మూర్తి, మైన్ మేనేజర్ జి. శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ కే. సురేష్ బాబు, ఎస్టేట్ ఆఫీసర్ రామచంద్ర మూర్తి, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ రామ్ కుమార్, హెచ్ఆర్ డీజీఎం రమేష్ బాబు పాల్గొన్నారు. వాతావరణ మార్పులు, కాలుష్యం, అటవీ వినాశనం మానవాళికి సవాలుగా మారుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, నీటి సంరక్షణ, వ్యర్థాల నిర్వహణపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. "ఒక్కొక్కరు ఒక్క మొక్క నాటితే, భూమికి గొప్ప సేవ చేసినట్లే" అని పేర్కొంటూ ఓసిపి ఉద్యోగులలో చైతన్యం నింపారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించే బాధ్యతతో పనిచేయాలి

## ఎంపీడీవో క్రాంతికుమార్



పెద్ద శంకరంపేట్: జూన్ 5: విజన్ ఆంధ్ర: ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో నిబద్ధత, బాధ్యతతో పనిచేయాలని ఎంపీడీవో క్రాంతికుమార్ అన్నారు. సాధారణ బదిలీలలో భాగంగా మండలం నుంచి ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్తున్న మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో క్రాంతి కుమార్ మాట్లాడుతూ, మండల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది చేసిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో వారు చూపిన కృషిని గుర్తుచేస్తూ వారికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. పెద్ద శంకరంపేట్ మండలానికి నూతనంగా వచ్చిన పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బందికి స్వాగతం పలికారు. కొత్త బాధ్యతలు చేపట్టిన అధికారులు ప్రజలకు మరింత చేరువై ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ షాకీర్ అలీ, ఎంపీఓ జాకీర్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని బదిలీపై వెళ్తున్న అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా వచ్చిన అధికారులను ఆత్మీయంగా ఆహ్వానించారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత... న్యాయమూర్తి వరూధిని..



బోధన్, జూన్ 05జూన్ (విజన్ ఆంధ్ర) : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత అని ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి వరూధిని పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని కోర్టు సముదాయ భవనం ఆవరణలో మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ బోధన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐదవ అదనపు జిల్లా జడ్జి వరూధిని, ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో పర్యావరణాన్ని నాశనం చేసుకుంటున్నామని, దాని ఫలితంగా స్వచ్ఛమైన గాలి, సహజ వాతావరణం తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడు తన బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆమె పిలుపునిచ్చారు. చెట్ల పెంపకం ద్వారానే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవనం అందుతుందని తెలిపారు. మొక్కలు నాటండి-- పర్యావరణాన్ని కాపాడండి అనే బార్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రజలకు సందేశాన్ని అందించారు.

# పుష్ప (డ్వాక్రా) గ్రూప్ నకిలీ సంతకాలతో లక్ష రుణం

-- గ్రూప్ సభ్యుల అనుమతి లేకుండా తీర్మానాలు..

-- సభ్యుల తిరుగుబాటుతో బయటపడిన వైనం

-- తీర్మాన పుస్తకములో పేజీలు గల్లంతు....

కారేపల్లి,జూన్ 5 (విజన్ ఆంధ్ర) : మహిళా సమైక్యల గ్రూపు సభ్యుల అనుమతి లేకుండానే తీర్మానాలు సృష్టించి బ్యాంకుల ద్వారా రుణం మంజూరై వాటిని తీసుకునే క్రమంలో గ్రూపు సభ్యులకు తెలియడంతో విషయం బట్టబయలైంది. వివరాల్లోకి వెళితే...సింగరేణి మండలం గంగారం తండా గ్రామంలో పుష్ప డ్వాక్రా మహిళా సంఘం ఇటీవల గ్రూపుకు సంబంధించి రెండవ లీడర్ సభ్యుల అనుమతి లేకుండానే వారి సంతకాలతో తీర్మానం చేసి రూ.లక్ష రుణాన్ని మంజూరు చేయించారు. అట్టి రుణాన్ని తీసుకునే క్రమంలో బ్యాంకు మేనేజర్ తప్పనిసరిగా గ్రూప్ సభ్యులను తీసుకురావాలని తెలపడంతో సంబంధిత సభ్యులు నిరాకరించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఇట్టి విషయమై శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల



సమావేశంలో మొదటి లీడర్ మాట్లాడుతూ దాదాపు..తమ సంఘం సభ్యులు రుణాలు తీసుకుని క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లిస్తున్నామని ఇటీవల గ్రూప్ సభ్యుల అనుమతి లేకుండానే సెకండ్ లీడర్ నకిలీ సంతకాలతో తీర్మానాలు రూపొందించి,బుక్ కీపర్ సహకారంతో రూ.లక్ష రుణాన్ని మంజూరు చేయించుకున్నారని ఆరోపించారు. రుణం మంజూరైన తరువాత బ్యాంకు అధికారులు గ్రూపు సభ్యులందరినీ బ్యాంకుకు రావాలని కోరడంతో విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. తొలుత ఫస్ట్ లీడర్‌ను తీసుకెళ్లి వ్యవహారాన్ని సర్దుబాటు చేసుకునేందుకు ప్రయత్నించినప్పటికీ,ఆమె సభ్యులందరికీ సమాచారం ఇవ్వడంతో అసలు విషయం బయటపడిందని తెలిపారు. ఈ విషయమై సెకండ్ లీడర్‌ను ప్రశ్నించగా,ఏపీఎం సూచనల మేరకే రుణం తీసుకున్నానని, నేను తప్పు చేయలేదని చెప్పినట్లు సభ్యులుఆరోపించారు. అంతేకాకుండా సంఘ తీర్మానాల పుస్తకంలోని 7, 8వ పేజీలు కనిపించకుండా పోవడం మరింత అనుమానాలకు తావిస్తోందన్నారు. తమ అనుమతి లేకుండా సంతకాలు తీర్మానాలు చేయడం ఏమిటనీ,ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఏపీఎంతోపాటు ఇతర అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

**ఏపిఎం పిడమర్తి వెంకటేశ్వర్లు వివరణ:**

ఈ విషయంపై మండల ఏ.పీ.ఎం పిడమర్తి వెంకటేశ్వర్లును వివరణ కోరగా మైక్రో సూక్ష్మ ప్రణాళిక లో భాగంగా ఆ గ్రామంలో రెండు గ్రూపులకు లక్ష రూపాయల వంతున రుణం మంజూరు చేయటం జరిగిందన్నారు. దీనికి సంబంధించినా సభ్యుల ఆరోపణలపై విచారణ జరిపి బాధ్యులైన వ్యక్తులపై చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

## నీటి కష్టాలను తీర్చిన బోథ్ ఎమ్మెల్యే

బోథ్, జూన్ 5. (విజన్ ఆంధ్ర) : బోథ్ మండలంలోని పలు ప్రాంతాల్లో మంచి నీటి కొరతను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తీర్చారు. మండల కేంద్రంలోని 9వ వార్డులో, పిప్పలదరి గ్రామాల్లో నీటి సమస్య ఉందని స్థానికులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఆయన 9 వ కాలనీలోనూ, పిప్పలదరి గ్రామంలోనూ బోర్లు వేయించి వారు ఎదుర్కొంటున్న నీటి కష్టాలు తీర్చారు. తమ సమస్యకు తక్షణ పరిష్కారం చూపిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు, కాలనీ వాసులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ పట్టణ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్, బోథ్ మండల బీఆర్ఎస్ నాయకులు ,బోథ్ సర్పంచ్,9 వ వర్డ్ సభ్యులు రూప ప్రవీన్, వార్డు సభ్యులు,సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి ఎలుక రాజు,విడిసి చైర్మన్ పోతన్న,మాజీ మండల కన్వీనర్ లింగారెడ్డి, రమణ గౌడ్, యూత్ అధ్యక్షులు మెడిచేల్మా ప్రవీణ్, మాజీ వార్డు సభ్యులు మచేందర్, రఫీ,మేడిపల్లి శంకర్,కృష్ణవేణి అక్క,రమణ, బీఆర్ఎస్ నాయకులు,కాలనీ వాసులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం



జహీరాబాద్ మే 05 (విజన్ఆంధ్ర) : అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవంను పునస్కరించుకొని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కవిత దేవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ అబ్దుల్ ఖలీల్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బ్లెస్సి కోర్టు సిబ్బంది మరియు న్యాయవాదులతో కలిసి మొక్కలను నాటారు. న్యాయమూర్తులు మాట్లాడుతూ... పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం వలన స్వచ్ఛమైన గాలితో పాటు వాతావరణ కాలుష్యాన్ని నివారించడం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతిఒక్కరు విధిగా మొక్కలను నాటి పర్యావరణ సమతుల్యతలో మనవంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు సోమశేఖర్, కోర్టు సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

### కొయ్యూరులో పింఛను

## దరఖాస్తుల స్వీకరణ

### సర్పంచ్ కొండ రాజమ్మ

మల్హర్, జూన్ 05 విజన్ ఆంధ్ర : మండలంలోని పరిధిలోని కొయ్యూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం పింఛను దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ కొండ రాజమ్మ లబ్ధిదారుల నుండి స్వయంగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు, సిబ్బంది పాల్గొని దరఖాస్తుల పరిశీలనలో సహకరించారు.



## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ...నగదు, నగలు అపహరణ...

**- పుట్టాపహడ్ లో పట్టపగలే చోరీ.**

**-తాళాలు విరగ్గొట్టి నగదు, నగలు అపహరణ**

**- సీసీ కెమెరాలో రికార్డైన ఇద్దరు దొంగల కదలికలు.**



కుల్కచర్ల, జూన్, 05 (విజన్ ఆంధ్ర) : పుట్టాపహడ్ గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...కుల్కచర్ల మండలం పుట్టాపహడ్ గ్రామానికి చెందిన బేతి. మొగులయ్య అనే వ్యక్తి తన ఇంటికి తాళం వేసి పనుల నిమిత్తం బయటకు వెళ్లినట్లు చెప్పారు. గురువారం మధ్యాహ్న సమయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు హెచ్ఎఫ్ డీలక్స్ బైక్ పై వచ్చి మొగులయ్య ఇంటి తలుపులకు ఉన్న తాళాన్ని విరగ్గొట్టి ఇంట్లోకి చొరబడ్డారన్నారు. కొద్ది సేపటి తరువాత మొగులయ్య చిన్న కుమారుడు అయిన రాహుల్ ఇంటికి వచ్చి చూడగా ఇద్దరు వ్యక్తులు ఇంట్లో ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. ఆ బాలున్ని చూసి దొంగతనానికి వచ్చిన ఇద్దరు వ్యక్తులు బైక్ పై పారిపోయినట్లు వివరించారు . కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో లాకర్ లో దాచి ఉంచిన రూ. 60,000 వేల నగదు, 8 తులాల వెండి గొలుసులు, అదే విధంగా 2 వెండి ఉంగరాలను దొంగిలించుకు పోయినట్లు వివరించారు. కుల్కచర్ల ఠాణాలో బాధితుడు మొగులయ్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు. సీసీ కెమెరాలను పరిశీలించగా నిందితుల కదలికలను గుర్తించినట్లు వారిని త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై తెలియజేశారు.

## వానాకాలం సీజన్‌కు సిద్ధంగా ఉండాలి

**- జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ సూచన**



జహీరాబాద్ జూన్ 5 (విజన్ఆంధ్ర) : వానాకాలం సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ డీలర్లకు సూచించారు. శుక్రవారం ఝరాసంగం మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు అవసరమైన వ్యవసాయ ఉత్పాదకాలను సకాలంలో అందించేందుకు తగిన నిల్వలు ఉంచుకోవాలని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రభుత్వ నిబంధనల మేరకు వ్యాపారం నిర్వహించాలని సూచించారు. ప్రతి విక్రయానికి తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, అనుమతి పొందిన ఉత్పత్తులనే విక్రయించాలని తెలిపారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వానాకాల సాగు ప్రణాళిక, విత్తనాల లభ్యత, ఎరువుల సరఫరా, పురుగు మందుల వినియోగం తదితర అంశాలపై డీలర్లకు అవగాహన కల్పించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా యూరియా పంపిణీకి సంబంధించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులు యూరియాను పొందాలని సూచించారు. శుక్రవారం నుంచే ఈ యాప్ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు భిక్షపతి, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్‌తో పాటు మండలంలోని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్లు నవాజ్ రెడ్డి, జగదీశ్వర్, విజయ్, సాయి, ధన్‌రాజ్, మచేందర్, రాంరెడ్డి, శ్రవణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి, భవిష్యత్తు తరాలను కాపాడుకుందాం

దమ్మపేట, జూన్ 05 ( విజన్ ఆంధ్ర ) : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఆధ్వర్యంలో దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, వార్డు మెంబర్లతో మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం మాట్లాడుతూ మానవాళి బ్రతకాలి అంటే భూమి పై మొక్కలు ఉండటం కీలకం అని, అందరూ మొక్కలు నాటి వాటి పరిరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. మొక్కలను పెంచితే పెరిగి పెద్దవై ప్రస్తుతం మనకు, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందిస్తాయి అన్నారు. ముఖ్యంగా సహజ వనరులు గాలి, నీరు, నేల కలుషితం చేయకుండా బాధ్యతగా ఉండాల్సిన అవసరం మన అందరి పై ఉంది అన్నారు. కాలుష్య నియంత్రణకై ఇంధన వనరులు పొదుపుగా వినియోగించడం అవసరం అని మోటార్ సైకిల్ ని తగ్గించి నడవటం, సైకిల్ వాడటం అలవాటు చేసుకోవాలి అన్నారు. ప్లాస్టిక్ కవర్లకు బదులు జ్యూట్, క్లాత్ బ్యాగ్ లను వినియోగించాలని అన్నారు. పురుగుమందులు రసాయన ఎరువులకు బదులుగా సహజ ఎరువులు వాడాలి. ఇవి నేల సారాన్ని పెంచి భూమిని కలుషితం కాకుండా చేస్తాయి అన్నారు. ఎలెక్ట్రిక్ వాహనాలు, సౌర విద్యుత్ వాడకం వైపు ప్రజలు మొగ్గు చూపాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, దాసరోజు రామారావు, శంకరవర అయ్యప్ప, పారిశుధ్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది మహాదేవ సాయి, భీమా శ్రీనివాసరావు, కాకాని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగూర్ ప్రాజెక్టు నుంచి మంజీరా బ్యారేజీకి నీటి విడుదల



చౌటకూర్ జూన్ 05 ( విజన్ ఆంధ్ర ) :- పుల్కల్ మండల పరిధిలోని సింగూర్ ప్రాజెక్టు నుంచి తాగునీటి అవసరాల కోసం మంజీరా బ్యారేజీకి 0.3 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం 9:30 గంటలకు సింగూర్ ప్రాజెక్టు గేట్ల ద్వారా 3,472 క్యూసెక్కుల నీటిని దిగువకు వదలడం జరిగింది. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నీటి విడుదల చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. నీటి ప్రవాహం కారణంగా ప్రాజెక్టు దిగువ ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు, రైతులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నది, వాగులు, కాలువల సమీపంలో అనవసరంగా సంచరించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, డీఈఈ నాగరాజు, ఏఈఈ మపాల్ రెడ్డి తెలిపారు. చేపల వేటకు వెళ్లేవారు మరియు ఇతర కార్యకలాపాలు నిర్వహించేవారు ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా స్థానిక యంత్రాంగం అవసరమైన చర్యలు చేపట్టిందని తెలిపారు .

## జాతీయ వాగ్దేవి పురస్కారం అందుకున్న సంగరాజు భాస్కర రాజు - శ్రీకాళహస్తి



శ్రీకాళహస్తి : జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలో నిర్వహించిన ప్రత్యేక సాహిత్య, భాషా సాంస్కృతిక కార్యక్రమంలో ప్రముఖ చదువుల డాక్టర్, భాషా శాస్త్రవేత సంగరాజు భాస్కర రాజుకి "జాతీయ వాగ్దేవి పురస్కారం" ప్రదానం చేశారు. తెలుగు భాషాభివృద్ధి, భాషా పరిశోధన, విద్యా రంగాలలో ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు, తెలుగు భాష పరిరక్షణ, వ్యాప్తికి ఆయన చేస్తున్న కృషి యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. పురస్కారం అందుకున్న సంగరాజు భాస్కర రాజు మాట్లాడుతూ ఈ గౌరవానికి జాతీయ తెలుగు సారస్వత పరిషత్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా తెలుగు భాషా సేవలో మరింత కృషి చేస్తానని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



చిత్తూరు ( విజన్ ఆంధ్ర )పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటల్సిన అవసరం ఉందని జిల్లా అటవీ శాఖధికారి సుబ్బారాజు పేర్కొన్నారు పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం చిత్తూరు లో మాజీ మునిసిపల్ కార్పొరేటర్లు సెందిల్ కుమార్, శివ తదితరులతో కలిసి ఐఖీూ మొక్కలు నాటారు ఓఆశ్రీశ్రీఖ అటవీ శాఖ అధికారి మాట్లాడుతూ కాలుష్యం నివారణకు మొక్కలు నాటి పరిరక్షణ చేయాల్సిన అవసరం ఉందన్నారు

# గుర్తింపు లేని పాఠశాలలపై తక్షణ చర్యలు తీసుకోండి

**- ఎంఈఓకు పీడీఎస్‌యూ వినతిపత్రం**

**- యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్**



జహీరాబాద్ జూన్ 5 (విజన్ఆంధ్ర) : ప్రభుత్వ అనుమతులు, గుర్తింపు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) డివిజన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎంఈఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు ఎండి ఇస్మాయిల్, కార్యదర్శి ఈ.గోపాల్ మాట్లాడుతూ... జహీరాబాద్ పట్టణంలో అర్క స్కూల్, వుడ్ రాక్ వరల్డ్ స్కూల్‌లు ప్రభుత్వ అనుమతులు లేకుండా, విద్యాశాఖ నిబంధనలు పాటించకుండా నిర్వహణ కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. కొన్ని పాఠశాలలు అంతర్జాతీయ, సీబీఎస్ఈ పేర్లతో ప్రచారం చేసుకుంటూ విద్యార్థుల నుంచి అడ్మిషన్లు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. అర్క స్కూల్‌కు కనీస మౌలిక సదుపాయాలు, భవన నిర్మాణం పూర్తికాకుండానే తరగతుల నిర్వహణకు సిద్ధమవుతున్నారని, వుడ్ రాక్ వరల్డ్ స్కూల్ ప్రభుత్వ గుర్తింపు లేకుండానే ఇంటర్నేషనల్ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. ఇలాంటి పాఠశాలలపై విచారణ జరిపి, యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ నాయకులు అనిరుద్, రెహాన్, ప్రసాద్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# కోచింగ్ సెంటర్లకు లాభాలు విద్యార్ధులకు నష్టాలు

**- విద్యార్థుల 10వ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్లు సేకరించి ఉచిత కాలేజ్ ప్రవేశం పేరుతో భారీగా లబ్ది పొందుతున్న కోచింగ్ సెంటర్లు**

**- విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే విద్యార్థులకు ఇబ్బందులు అనుబంధ కాలేజిలనుంచి భారీగా లబ్ది పొందుతున్న ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు**

అనంతపురం మే 5 ( విజన్ ఆంధ్ర ): జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అమాయకులైన పేద విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు భారీగా వాటికీ అనుబంధంగా ఉన్న ప్రైవేట్ కాలేజిల నుంచి విద్యార్థి ప్రవేశం కల్పించినందుకు ఒక్కో విద్యార్థికి ఇరవై వేలు నుంచి ముప్పై వేల రూపాయలు కోచింగ్ సెంటర్లు భారీ ఎత్తున లబ్ది పొందుతున్నాయని వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని అప్పా జిల్లా అధ్యక్షులు మద్దెల చెరువు వెంకీ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వెంకీ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండానే దాదాపు 20 పై చిలుకు ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు నడుస్తున్న



విద్యాశాఖ అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఏవైతే అనుమతులు లేకుండా కోచింగ్ సెంటర్లు ఉన్నాయో విచారించినా తక్షణమే కఠిన చర్యలు తీసుకొని 10వ తరగతి పాలిసెట్ కు సమబందించి విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను విద్యార్థులకు వెనక్కి ఇవ్వాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున అప్పా ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని వెంకీ స్పష్టం చేసారు.

## ఎంపీడీవో బన్సీలాల్‌ను కలిసిన సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి



చేవెళ్ల, జూన్ 05 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల ఎంపీడీవోగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బన్సీలాల్‌ను చన్వెళ్లి గ్రామ సర్పంచ్ గుండన్నగారి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందజేశారు. మండల అభివృద్ధితో పాటు గ్రామాల సంక్షేమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం పలువురు స్థానిక అంశాలపై స్వల్పంగా చర్చించినట్లు తెలిపారు.

# జోరుగా పట్టపగలే ఇసుక అక్రమ రవాణా

**- ఇసుక తో పాటు నల్ల,ఎర్రమట్టి, ఎవరి అక్రమ వారిది.**

**- ఇరిగేషన్ అధికారులు చూసి చూడనట్టు వివహారం.**

**- ఇప్పటికే ముడుపులు తీసుకున్నట్లు సమాచారం**

చౌటకూర్, జూన్ 05 ( విజన్ ఆంధ్ర ) :- చౌటకూర్ మండలంలో ఇసుక,నల్ల మట్టి ఎర్రమట్టి అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టపగలే ట్రాక్టర్లు, ఇతర వాహనాల ద్వారా ఇసుకను తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.మండలంలోని కోర్పోల్, వెండికోల్, శివ్వంపేట, సరపల్లి తదితర గ్రామాల పరిసర ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక తవ్వకాలు, రవాణా జోరుగా జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మంజీరా నది , చెరువుల నుంచి ఇసుకను అక్రమంగా తవ్వి తరలించడం వల్ల సహజ వనరులకు నష్టం వాటిల్లుతోందని



గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు మండలంలో ఎర్రమట్టి నల్ల మట్టి అక్రమ తవ్వకాలు కూడా జోరుగా కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. చౌటకూర్ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపుగా ఉన్న ఎర్రమన్ను గుట్టలను అక్రమార్కులు భారీ యంత్రాలతో తవ్వి వాటి రూపురేఖలను మార్చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. జేసీబీల సహాయంతో భారీ ఎత్తున ఎర్రమట్టిని తవ్వి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం.

అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న కొందరు వ్యక్తులు సంఘటితంగా



వ్యవహరిస్తూ అధికారుల అండదండలతోనే ఈ దందాను కొనసాగిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులు తనిఖీలు నిర్వహించి అక్రమ ఇసుక, ఎర్రమట్టి తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## కాలుష్యం నుండి కాపాడుకుందాము ప్రకృతిని - బిజేపి సుగుణావతి

తిరుపతి : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నేషనల్ బీసీ జనరల్ సెక్రటరీ, బీజేపీ మహిళా నాయకురాలు సుగుణావతి చేరుకుల ఆధ్వర్యంలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించబడింది. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని సుగుణావతి చేరుకుల అన్నారు. కాలుష్యం నుండి కాపాడుకుందాము మన ప్రకృతిని అనే నినాదంతో, ప్రస్తుత కాలంలో గ్లోబల్ వార్మింగ్, పెరుగుతున్న కాలుష్యం బారి నుండి మన భూమిని కాపాడుకోవడం ప్రతి ఒక్క పౌరుడి కనీస బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని, పచ్చని ఆహ్లాదకరమైన పర్యావరణాన్ని బహుమతిగా అందించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు రకాల నీడను, ఫలాలను ఇచ్చే మొక్కలను నాటడం జరిగిందన్నారు.

## మల్దకల్‌లో ప్రీ-ప్రైమరీ పాఠశాలల టీచింగ్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ



దరఖాస్తులను పరిశీలిస్తున్న మండల విద్యాధికారి

### ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల పెంపునకు చర్యలు

మల్దకల్,జూన్5హొ(విజన్ ఆంధ్ర): మల్దకల్ (జోగులాంబ గద్వాల జిల్లా), జూన్ 5:మండల కేంద్రంలోని మల్దకల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా ప్రారంభం కానున్న ప్రీ–ప్రైమరీ హొతరగతుల్లో బోధన కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం ఉత్సాహంగా సాగింది. స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాధికారి (వీజూ) ఆధ్వర్యంలో ఈ ప్రక్రియను నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన మహిళా అభ్యర్థులు, ఉపాధ్యాయ పోస్టుల కొరకు తమ విద్యార్హత ధ్రువపత్రాలతో విచ్చేసి దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ హొమాట్లాడుతూ, మండలంలో ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ–ప్రైమరీ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. చిన్న వయస్సు నుంచే పిల్లలకు నాణ్యమైన పునాది విద్యను అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. వచ్చిన దరఖాస్తులను మెరిట్ మరియు నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా పరిశీలించి తగిన అభ్యర్థులను ఎంపి

# రక్తదానం ప్రాణదానంతో సమానం..

## ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలి.

పాల్వంచ ప్రతినిధి జూన్ 5(విజన్ ఆంధ్ర) : యువత రక్తదానం వైపు అడుగులు వేయడం అభినందనీయం సేవా కార్యక్రమాలతో ప్రజా హృదయాల్లో నిలిచేలా గుర్రం వెంకటేశ్వర్లు కృషి వైద్యరంగంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సేవలు ప్రశంసనీయం పుట్టినరోజున ఇలాంటి ఉన్నతమైన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం ప్రాణాపాయంలో ఉన్న ఎంతోమందికి రక్తదాతలు ఆశాదీపాలు, సమాజంలో మానవత్వాన్ని చాటే ప్రతి కార్యక్రమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, పాల్వంచ: రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతిఒక్కరూ దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ముందుకు రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ 47వ డివిజన్ సిపిఐ కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు (జివిఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పాత పాల్వంచలో కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సహకారంతో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు



చేశారు. ఈ శిబిరాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ లు కలిసి అధికారికంగా ప్రారంభించారు. రక్తదాని శిభిరం ప్రారంభం అనంతరం డివిజన్లో మొక్కలు నాటి గుర్రం వెంకటేశ్వర్లుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వాంబే హౌసింగ్ పథకం కింద రూ.60 వేలు చెల్లించిన పేదలకు న్యాయం చేయాలి

సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఐలాపురం రాజశేఖర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 5, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): వాంబే హౌసింగ్ పథకం కింద డీడీల రూపంలో రూ. 60 వేల వరకు చెల్లించిన పేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని సీపీఎం నాయకులు హౌసింగ్ పీడీ పి వి ఆర్ మూర్తికి వినతిపత్రం అందజేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ మండలానికి చెందిన పలువురు పేదలు 2003లో అప్పటి ప్రభుత్వం వాంబే హౌసింగ్ పథకం కింద ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పడంతో లబ్ధిదారుల వాటాగా రూ. 60 వేల వరకు డీడీల రూపంలో చెల్లించారని తెలిపారు. అయితే ఇంతకాలం గడిచినా వారికి ఇళ్లు ఇవ్వకపోవడంతో తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఐలాపురం రాజశేఖర్ విమర్శించారు. ఈ వ్యవహారంలో అప్పటి అధికారుల నిర్లక్ష్యం, వైఫల్యం కారణంగా పేదలు నష్టపోయారని అన్నారు. ప్రస్తుతం ప్రజాపాలన ప్రభుత్వం స్పందించి అర్హులైన



లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించి న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన హౌసింగ్ పీడీ మూర్తి స్పందిస్తూ, అంశంపై విచారణ జరిపించి అర్హులైన పేదలకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యురాలు ఎ. విజయ, బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా ఇజ్జగిరి సంజయ్



అదిలాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్ 05, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా ఇజ్జగిరి సంజయ్ ని నియమించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ,ఈ విధంగా అదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి , డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ కలిసి మున్సిపల్ ఫ్లోర్ లీడర్గా అందరు కౌన్సిలర్ల అనుమతితో ఇజ్జగిరి సంజయ్ ని మున్సిపల్ ఫ్లోర్ గా నియమించడం జరిగింది. ఈ విధంగా విద్య గిరి సంజయ్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నాపై నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించినందుకు పార్టీకి , మున్సిపల్ కౌన్సిలర్లకు అదిలాబాద్ మున్సిపాలిటీకి నా వంతు సహాయ సహకారాలు అందిస్తారని తెలియజేయడం జరిగింది. ఈ విధంగా నాకు సహకరించిన డిసిసి అధ్యక్షులు కి , కంది శ్రీనివాస్ రెడ్డి కి , సుజాత కి , సాజిత్ ఖాన్ కి ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కి , సంజీవ రెడ్డి కి , బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.నూతనంగా ఎన్నికైన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ , కౌన్సిలర్లు సన్మానించడం జరిగింది.

# ముఖ్యమంత్రి రేవంత్ పర్యటనను జయప్రదం చేయండి

### - టిపిసిసి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 5 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఈ నెల 8వ తేదీన సాయంత్రం 5:00 గంటలకు మియాపూర్‌లో రూ. 161 కోట్ల వ్యయంతో నిర్మించనున్న, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజతో పాటు పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు.

ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బండి రమేష్ జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం మియాపూర్‌లోని స్థలాన్ని పరిశీలించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు



తోటకూర వజ్రేష్ యాదవ్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపుడి గాంధీ, రాష్ట్ర కార్పోరేషన్ ఛైర్మన్ చల్ల నర్సింహా రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి అమ్మడబాకులసర్పంచ్ గాయత్రి

కొత్తకోట జూన్ 05(విజన్ ఆంధ్ర) : కొత్తకోట పర్యావరణాన్ని రక్షించుకోవడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అమడ బాకుల సర్పంచ్ గాయత్రి ఉపసర్పంచ్ బాలరాజులు అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో గ్రామస్తులు ఉపాధి హామీల కలిసి మొక్కలు నాటి పర్యావరణం పరిరక్షణ పై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాతావరణం లో మార్పు కావాలంటే మొక్కలు నాటి వాటిని పరిరక్షించుకోవాలని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. ప్రకృతి ఆధారితపరిష్కార ము ద్వారా పర్యావరణం సమస్యలను కాపాడుతూ భావితరాలకు సురక్షితమైన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం మనందరి బాధ్యత అన్నారు. గ్రామ నర్సరీలో అందుబాటులో ఉన్నా మొక్కలను ఇంటింటికి పంపిణీ చేసి ఇంటి ముందు కనీసం రెండు మొక్కలు నాటి సంరక్షించాలని గ్రామస్తులకు సూచించారు. అనంతరం పర్యావరణాన్ని రక్షిద్దాం - ప్రపంచాన్ని కాపాడుదాం అంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్ లలిత, వార్డు సభ్యులు తిరుపతయ్య, గోపి గౌడ్, గ్రామస్తులు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా రిజిస్ట్రేషన్ ల చార్జీల పెంపుతో ప్రజలపై పెను భారం

**--పెంచిన చార్జీలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి**

**--రియల్ ఎస్టేట్ వ్యాపారి అబ్దుల్ అజీజ్.**

తాండూరు, జూన్ 5(విజన్ ఆంధ్ర) భారీగా రిజిస్ట్రేషన్ చార్జిల్లా పెంపుతో ప్రజలపై పెద్ద భారం పడుతుందని ప్రభుత్వం పునారాలోచించి పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని తాండూరు పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి అబ్దుల్ అజీజ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. అసలే రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగక భూములు, ప్లాట్ల ధరలు పూర్తిగా పడిపోయి వ్యాపారం కొనసాగక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం పై ప్రభుత్వం భారీగా రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచి ప్రజలపై పెను భారాన్ని మోపిందని పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి అబ్దుల్ అజీజ్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్స్ చార్జిలు పెంచిందో ప్రస్తుతం ఉన్నటువంటి మార్కెట్ వ్యాల్యూను భారీగా పెంచడం వల్ల ప్రస్తుతం ఉన్న ధరరకంటే ప్లాట్ విలువ కంటే రిజిస్ట్రేషన్ చార్జీలే అదనంగా ఖర్చవుతుంది అన్నారు. ప్రస్తుతం తాండూరు ప్రాంతంలో భూములు, ప్లాట్ల ధరలు కంటే భారీగా పెంచి క్రయా విక్రయదారులను ఆందోళనకు గురి చేస్తుందని తెలిపారు. ఈ భారం ప్రభుత్వం సామాన్య ప్రజల పైన మోపడం ఎంతవరకు న్యాయం అని అన్నారు. ముందే రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ లేక వ్యాపారస్తులు చాలామంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం దీన్ని వెంటనే పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

# యువకుడిని బెదిరించి దోపిడీకి పాల్పడిన ఐదుగురి రిమాండ్

**- మావల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.**

**- మొబైల్ ఫోన్ లాక్కొని బలవంతంగా ఆన్‌లైన్ ద్వారా నగదు బదిలీ చేయించిన నిందితులు.**

**---- మావల సీఐ బి డి ప్రేమ్ కుమార్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్ 05, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా మావల పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుడిని బెదిరించి, దోపిడీకి పాల్పడి నగదు వసూలు చేసిన ఘటనపై 5 గురిపై కేసు నమోదు చేసి, నిందితులను అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించినట్లు మావల సీఐ బి.డి. ప్రేమ్‌కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే, గుడిహత్నూర్ మండలం శాంతన్‌పూర్ గ్రామానికి చెందిన సబ్లే రామేశ్వర్ (21) అనే యువకుడు జూన్ 4న మావల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. గత సంవత్సరం కాలంగా తనకు ఆదిలాబాద్‌కు చెందిన ఒక యువతితో పరిచయం ఉందని, జూన్ 3న ఆమె ఫోన్ చేసి దుబ్బగూడ సమీపంలోని జాతీయ రహదారి-44 వద్దకు రావాలని చెప్పడంతో అక్కడికి వెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. రాత్రి సుమారు 8 గంటల సమయంలో నిందితులు అక్కడికి చేరుకుని యువతిని మరియు యువకుడిని ప్రశ్నించిన అనంతరం బాధితుడిని బెదిరించి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. అనంతరం అతని మొబైల్ ఫోన్ ద్వారా బలవంతంగా రూ. 2,500లను బదిలీ చేయించడంతో పాటు దాడి చేసి ప్రాణహాని బెదిరింపులకు పాల్పడినట్లు తెలిపాడు. కేసులోని నిందితుల వివరాలు:

ఏ1. మహమ్మద్ సాదాబ్

ఏ2. షేక్ జరార్

ఏ3. షేక్ షకీర్

ఏ4. సాదిక్

ఏ5. సయ్యద్ జునైద్

ఫిర్యాదు ఆధారంగా పై ఐదుగురు నిందితులపై క్రైం నంబర్ 368/ 2026, సెక్షన్ 310(2) బీఎన్‌ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మావల సీఐ బి.డి. ప్రేమ్‌కుమార్ తెలిపారు.

చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని బెదిరింపులు, బలవంతపు వసూళ్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ధరిత్రి రక్షణలో '81 బెటాలియన్' అగ్రగామి

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



చర్ల, జూన్ 5 (విజన్ ఆంధ్ర): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిఆర్పీఎఫ్ 81 బెటాలియన్ లో పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాబోయే తరాలకు పచ్చని ప్రకృతిని అందించడమే నిజమైన ఆస్తి అని సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ కమాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సత్యనారాయణపురం లోని సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ క్యాంపులో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో 81 బెటాలియన్ కమాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్, సెకండ్ ఇన్ కమాండెంట్ సంతోష్ సింగ్ చౌహాన్, డిప్యూటీ కమాండెంట్ రాజేష్ డోగ్రాలు ముఖ్య అతిథులుగా హాజరై, తమ చేతుల మీదుగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

పర్యావరణ సమతుల్యత అందరి బాధ్యత

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మారుతున్న కాలంలో కాలుష్యం పెరిగిపోతోందని, భూతాపాన్ని తగ్గించాలంటే పెద్ద ఎత్తున పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నొక్కి చెప్పారు, ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్కనైనా నాటి, దాన్ని సంరక్షించాలని పిలుపునిచ్చారు. దేశ రక్షణలోనే కాకుండా, సమాజ శ్రేయస్సులో, ప్రకృతి పరిరక్షణలో సీఆర్పీఎఫ్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు, క్యాంపు ప్రాంగణాన్ని పచ్చటి వనంగా తీర్చిదిద్దేందుకు బెటాలియన్ తరపున నిరంతరం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

ఘనంగా ముగిసిన వేడుకలు

క్యాంపు ప్రాంగణమంతా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని పలు రకాల నీడను ఇచ్చే, పూల మొక్కలను నాటారు, ఈ పర్యావరణ మహోత్సవంలో ఎం డి ఫైజీ, ఇన్స్పెక్టర్ రాంచంధర్, ఇన్స్పెక్టర్ నేగి, కమల్ పాటక్ ఎస్‌ఎం, జే గజరాజు సింగ్ లతో పాటు సీఆర్పీఎఫ్ బెటాలియన్ సభ్యులు, జవాన్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మేడ్చల్ రిజర్వ్ ఫారెస్ట్ లో హై డెన్సిటీ ప్లాంటేషన్ నిర్వహించిన అటవీ శాఖ

**. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి లు,**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 5, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం – 2026 సందర్భంగా, ప్రకృతి స్ఫూర్తితో వాతావరణం కోసం – మన భవిష్యత్తు కోసం అనే ప్రపంచ వ్యాప్త థీమ్ కు అనుగుణంగా, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా అటవీ శాఖ శుక్రవారం మేడ్చల్ రిజర్వ్ ఫారెస్ట్ లో హై డెన్సిటీ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించింది.

ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ,

రిజర్వ్ ఫారెస్ట్ పర్యావరణ ఆరోగ్యాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల్లో పర్యావరణ బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు.



ఈ సందర్భంగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ, వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కొని, భావితరాలకు సహజ వనరులను పరిరక్షించాలంటే సమిష్టి కృషి, ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, అభివృద్ధి, మరింత పచ్చని, పరిశుభ్రమైన, వాతావరణ అనుకూల భవిష్యత్తు నిర్మాణం కోసం ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.

ఈ నేపథ్యంలో అటవీ శాఖ ఫోటో ప్రదర్శనను ఏర్పాటు చేసింది. ఇందులో ప్రధానంగా, అటవీ సంరక్షణ, అటవీ అభివృద్ధి, వృక్షారోపణ, జీవవైవిధ్య పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ రంగాలలో ఆ శాఖ చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటో లను ప్రదర్శించారు. అలాగే, జిల్లాలో అభివృద్ధి చేసిన వివిధ అర్బన్ ఫారెస్ట్ పార్కుల విశేషాలను, నగర పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్రను, ప్రజలకు అందిస్తున్న హరిత విహార వనాలను ఈ ఫోటో ప్రదర్శనలో ప్రదర్శించారు.

పర్యావరణ పరిరక్షణ, ప్రజల్లో అవగాహన కల్పించడం, హరిత కార్యక్రమాలలో చురుకైన భాగస్వామ్యం కనబరిచిన ఎన్జీఓ సభ్యులు, స్వచ్ఛంద కార్యకర్తలకు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ప్రశంసా పత్రాలు ప్రధానం చేశారు.

అటవీ సంరక్షణ, పచ్చదనం విస్తరణ, అర్బన్ ఫారెస్ట్ పార్కుల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో అటవీ శాఖ చేస్తున్న కృషిని అతిథులు ఎం.పి ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలు ప్రశంసించారు.

కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి వేణుమాధవ రావు, వివిధ మున్సిపల్ చైర్పర్సన్లు, జిల్లా స్థాయి అధికారులు, ఎన్.జీ.వో ప్రతినిధి గీతిక ప్రణయ్, జిల్లా అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాలయ భూమి హరాజు వెయ్యాలని తాసిల్దార్ కి గ్రామస్తులు వినతి



విజన్ ఆంధ్ర జూన్ 5 వీపనగండ్ల మండల కేంద్రమైన వీపనగండ్ల గ్రామ పరిధిలో చెన్నకేశవ దేవాలయ 32 ఎకరాలు ఉన్న భూమిని హారాజు వేయాలని గ్రామస్తులు తాసిల్దార్ ఖాజా మైనుద్దీన్ కు గడ్డల రాముడు, ఆంజనేయులు, ఎత్తం వెంకటేష్, నక్క నరసింహ, చిన్న కృష్ణ, ముత్యాలు , వినతి పత్రాన్ని అందజేశారు. దేవాలయ భూమి గ్రామంలో ఉన్నత వర్గానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన వారు 60 సంవత్సరాల నుండి అక్రమంగా సాగు చేసుకుంటున్నారు అన్నారు. అక్రమంగా సాగు చేస్తున్నవారు కౌలిచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వలేదన్నారు. చెన్నకేశవ స్వామి దేవాలయం ధూప నైవేద్యాలకు నోచుకోక నెలకొన్నది అన్నారు. దేవాదాయ అధికారులు పట్టించుకోలేదన్నారు. గ్రామానికి చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ వర్గానికి చెందిన గ్రామస్తులు ఆ భూమిని నాలుగు లక్షల కౌలు చెల్లించి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేద్దామని, సాగు చేద్దామని పొలం మోక మీదికి వెళ్ళగా అగ్రకుల వారు అక్రమ కేసులు పెట్టడం జరుగుతుందని వారికి ఎలాంటి హక్కు లేవన్నారు హక్కులు లేవు అన్నారు . ఈ భూమిని కౌలు చేసుకోవడానికి ముందుకొచ్చిన రైతులపై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. తక్షణమే ఆ భూమిని హా రాజు వేసి పూజారిని నియమించి ధూప నైవేద్యాలు అందేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు వినతి పత్రంలో డిమాండ్ చేశారు

ఫోటో తాసిల్దార్ కు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

# కానయపల్లి నిర్వాసితుల సమస్యలు పరిష్కరించ లంటూ ఆర్డీఓకు వినతి

కొత్తకోట జూన్ 05(విజన్ ఆంధ్ర): కొత్తకోట : మండలం కానాయపల్లి గ్రామంలోని భీమా పేస్ 2 లో భాగంగా శంకర సముద్రం రిజర్వాయర్ కింద ముంపునకు గురవుతున్న నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కలిసి ఆర్డివో కు వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీఓ కానాయపల్లి నిర్వాసితుల సమస్యలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తీర్మాన కాపీ ఇవ్వాలని ఆదేశించడంతో శనివారం సర్పంచ్ బొంతం శిరీష సాయి ఆధ్వర్యంలో ఆర్డివో తీర్మాన కాపీని అందజేశారు.

నిర్వాసితుల డిమాండ్స్

1) 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ప్లాట్లు, ఆర్ అండ్ ఆర్ బెనిఫిట్స్ కల్పించాలి, సోషియో ఎకనామిక్ సర్వే ఆధారంగా 95 మందికి ఆర్ అండ్ ఆర్ బెనిఫిట్స్ 5 వేలు కేటాయించారు. వారిని పిఎఎఫ్ నుండి పిడిఎఫ్ లోకి మార్చి ఆర్ అండ్ ఆర్ బినిఫిట్స్ సమానంగా అందరికి అందించాలి

2) సిఫ్టింగ్ చార్జెస్ నిర్వాసితులకు అందరికి 12 లక్షల 50 వేలు అందించాలి

3) సోషియో ఎకనామిక్ సర్వేలో అధికారుల తప్పిదం వల్ల 31 మందిని తొలగించడం జరిగింది. వారిని రి ఎంక్వారీ చేసి ఆర్ అండ్ ఆర్ బెనిఫిట్స్ కల్పించాలి

4) నిర్వాసితులకు అందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

5) 1129 ప్లాట్లను లెవలింగ్ చేసి అందరికి పట్ట సర్టిపికెట్లు ఇవ్వాలి

6) స్మశాన వాటికకు చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు నిధులు మంజూరు చెయాలి

7) దేవాలయాలకు స్థలాన్ని కేటాయించాలి

8) నూతన పాఠశాల భవనానికి విద్యార్థుల రాకపోకలకు రవాణా సౌకర్యం, మౌళిక సదుపాయాలు కల్పించాలని వినతి పత్రంలో కోరారు. ఇచ్చిన డిమాండ్లను ఆర్ అండ్ ఆర్ కమిషనర్ కు మీ సమస్యలను వివరించి పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఆర్డివో భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, ఉప సర్పంచ్ అంజి నాయక్, వార్డు సభ్యులు గోకరయ్య, రాములు యాదవ్, చిన్న వెంకటయ్య, సుజాత బాలరాజు, తెలంగాణ ఉద్యమకారుడు శేఖర్ గౌడ్, నాయకులు ధనుష్, కుర్మయ్య, బాబు, తోకలి బీమన్న తదితరులు పాల్గొన్నారు.



# జనవాసాల మధ్య పందుల విహారం...

**- మురికి కాలువల అపరిశుభ్రత.....**

**- స్థానికుల ఆవేదన...**

**- పలుమార్లు విన్నవించిన పట్టించుకోని అధికారులు....**

రుద్రంగి జూన్ 5 (విజన్ ఆంధ్ర ): జనవాసాల నడుమ పందుల స్వైర విహారం చేస్తున్నడంతో అంటు వ్యాధుల భారిన పడుతున్నామని కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని 15వ వార్డులో పందులు విచ్చలవిడిగా తిరగడంతో ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు పేర్కొన్నారు. స్థానిక వార్డులో మురికి కాలువలు నిర్మించిన వాటిని శుభ్రం చేయకపోవడంతో నిండుగా మట్టి కుడుకపోయి దుర్వాసన వెదజల్లుతుందని, పిల్లల్ని బయటకు పంపాలంటేనే భయపడుతున్నామని అన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదంటూ కాలని వాసులు గగ్గోలు పెడుతున్నారు. ఎన్నిసార్లు పంచాయతీ పాలకవర్గానికి తెలియజేసినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని విమర్శలు చేస్తున్నారు. వర్షాకాలంలో ఈ పందులు విచ్చలవిడిగా తిరగడం తో పాటు మురికి కాలువల అపరిశుభ్రత ల వల్ల దోమలు వ్యాప్తి చెంది వ్యాధుల భారిన పడే అవకాశం ఉందంటూ కాలని వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పందుల స్వైర విహారం, మురికి కాలువ శుభ్రత లపై తగిన చర్యలు చేపట్టాలని 15 వ వార్డు ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# కార్మికులకు కనీస వేతనాల పెంపు బూటకం

**- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతన మండలి సభ్యులు ఎం.డి.యూసుఫ్**

**- ఆసుపత్రి కార్మికులకు జీతాలు పెంచకపోతే సమ్మె తప్పదు**

**- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లి-ఎం నరసింహ**




వనపర్తి జూన్ 05(విజన్ ఆంధ్ర బ్యూరో):రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన కార్మికుల కనీస వేతనాల పెంపు బూటకమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతన బోర్డు సభ్యులు యం.డి.యూసుప్ ఆరోపించారు. శుక్రవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రస్తుత “కానీస వేతనాలు-కార్మికుల జీవనస్థితిగతులు” అనే అంశంపై తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పీ.సురేష్ అధ్యక్షతన జిల్లాస్థాయి సెమినార్ నిర్వహించారు.

ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా హాజరైన ఎం.డి.యూసుఫ్ మాట్లాడుతూ:-తెలంగాణ రాష్ట్ర కనీస వేతన బోర్డులో సుదీర్ఘకాలం కార్మికుల సంక్షేమం దృష్ట అనేక అంశాలను అధ్యయనం చేసి బోర్డు సభ్యులు అందరూ ఏకగ్రీవంగా కనీస వేతనం కిందిస్థాయి కార్మికులకు 20,250 నుండి 3 కేటగిరీలుగా 28 వేల వరకు పెంచాలని స్పష్టంగా నివేదిక సిఫార్సులు అందజేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా తాజాగా ప్రభుత్వం కనీస వేతనాలను పెంచిందని అయితే పెంచిన కనీస వేతనాలు కార్మికుల జీవన ఆరోగ్య ఆర్థిక భద్రతకు ఎలాంటి భద్రత కల్పించే విధంగా లేదని మండిపడ్డారు. తెలంగాణ కవినిస వేతన పోటు చేసిన సిఫారసులను పరిగణలోకి తీసుకోకుండా ఆశాస్త్రీయంగా వేతనాల పెంపు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే బుట్ట దాఖలు చేసిన సిఫారసులను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కనీస వేతన తాజా జీవో 6 ను సవరించి కార్మికులకు 26వేల వేతనం పెంచే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ మాట్లాడుతూ:-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు కార్మికుల సంక్షేమానికి గొడ్డలి పెట్టుగా మారుతున్నాయని ధ్వజమెత్తారు. ఆసుపత్రి పారిశుద్ధ సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు ప్రతి మూడు సంవత్సరాలకు ఓసారి టెండర్ గైడ్లైన్స్ ప్రకారం పెరగాల్సిన వేతనాలు నాలుగేళ్లు గడుస్తున్న ఒక్క పైసా కూడా పెంచకపోవడం బాధాకరమని అన్నారు. రోగుల మలమూత్రాలు ఎత్తిపోసి వెలకట్టలేని సేవలు అందిస్తున్న కాంట్రాక్టు కార్మికులందని ప్రభుత్వం వేషరతుగా పెర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఆసుపత్రి కార్మికులకు కనీస వేతనం 26వేలకు పెంచాలని లేకపోతే సమ్మె తప్పదని హెచ్చరించారు. విపనగండ్ల ఆసుపత్రి పడకల సామర్థ్యం తగ్గింపు సరికాదని ఆరోపించారు. కార్మికులు హక్కుల సాధన ఐక్య పోరాటలతో సాధ్యమని వేతనాల పెంపుకై క్షేత్రస్థాయి నుండి మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి, జిల్లా ప్రధాన కార్యదర్శి మోష, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, జిల్లా నేత జి.రమేష్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సీనియర్ నాయకులు శ్రీనివాస్,ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ నేత భరత్, వనపర్తి బ్రాంచ్ అధ్యక్షులు గంధం శీను, సీనియర్ నాయకులు నరసింహ, లింగం శెట్టి,నాయకులు నరేందర్, కుమార్,రాజేష్,కృష్ణ, జలాల్,ఖదీర్,మోహన్, వెంకటేష్ భీమయ్య, బాలరాజ్,కళావతి,లక్ష్మి, పార్వతమ్మ,పెంటమ్మ, భాగ్యమ్మ,సంతోషమ్మ, భాగ్య, మన్నెమ్మ, చెన్నమ్మ, లక్ష్మి, భూదేవి,పార్వతమ్మ, చెన్నమ్మ,వరలక్ష్మి, లింగమ్మ,రవి తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల పురోగమనమే సమాజానికి రక్ష



## -అవకాశవాదులకు తెలంగాణలో స్థానం లేదు

## -సిపిఐ జనరల్ బాడీ సమావేశంలో కూనంనేని

బోనకల్: జూన్ 5( విజన్ ఆంధ్ర ): మారుతున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో సమాజానికి కమ్యూనిస్టులే రక్ష అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. భారతదేశం ఒక సంక్లిష్ట స్థితిని –ఎదుర్కొంటుందని కార్పొరేట్ల వద్ద సంపద పోగుపడుతుందని హక్కులు హరించబడుతున్నాయని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ బోనకల్ మండల జనరల్ బాడీ సమావేశం శుక్రవారం బ్రాహ్మణపల్లి గ్రామంలో జరిగింది. గ్రామ ఉప సర్పంచ్ ఏలూరి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ భారతదేశంలో కమ్యూనిస్టుల –పురోగమనం తథ్యమన్నారు. మోడీ అవకాశవాద కార్పొరేట్ అనుకూల పాలన సాగిస్తున్నారని కూనంనేని తెలిపారు. మోడీ, –అమిత్ షా లేదా ఇతర బిజెపి నాయకులు కాంగ్రెస్ కంటే కమ్యూనిస్టుల పైనే ఎక్కువగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన తెలిపారు. మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టడం ద్వారా బిజెపి రాజకీయ లబ్ధి పొందుతుంది తప్ప బిజెపి పాలన పట్ల ప్రజల్లో సానుకూలత లేదన్నారు. ఏ ఒక్క హామీని మోదీ ప్రభుత్వం 12 ఏళ్ల కాలంలో నిలబెట్టుకోలేదన్నారు. నల్ల ధనం రప్పించడం, రెండు కోట్ల ఉద్యోగాలు, పేదల ఖాతాల్లో నగదు జమ ఇలా ఏ వాగ్దానాన్ని నిలబెట్టుకోక పోగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాల పట్ల వివక్షాపూరిత ధోరణి అవలంభిస్తుందని కూనంనేని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం సిపిఐ పోరాడుతుందన్నారు. రైతు రుణమాఫీ, మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఆయన –డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అవకాశవాద రాజకీయాలకు తావులేదని ప్రాంతీయ విబేధాలను రెచ్చగొట్టడం ద్వారా –లబ్ధి పొందాలనుకునే వారికి సిపిఐ తగు రీతిలో సమాధానం చెబుతుందని కూనంనేని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ కాదు కదా వాడి జేజమ్మ సైతం కమ్యూనిస్టులను అంతం చేయలేరని కూనంనేని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం –పోరాడతామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ బలానికి అనుగుణంగా పోటీ చేయాలని ఆయన సూచించారు. చారిత్రిక నేపథ్యం కలిగిన గ్రామాలైన బ్రాహ్మణపల్లి, కలకోట, రాపల్లి, రాయన్నపేట, మోటమర్రి తదితర గ్రామాల్లో సిపిఐకి ప్రాతినిధ్యం ఉండేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. సమావేశానికి ముందు సిపిఐ పతాకాన్ని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పారుపల్లి రాఘవయ్య ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేంద్రరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ, ఎన్ఎఫ్ఐడబ్ల్యు అధ్యక్షురాలు బత్తినేని నీరజ, మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు తుము రోషన్ కుమార్, జక్కుల రామారావు, మండల నాయకులు పారుపల్లి –నర్సింహారావు, నాగేశ్వరరావు, వంగల నర్సింహా, కొంగర కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన తాసిల్దార్

విజన్ ఆంధ్ర జూన్ 5 వీపనగండ్ల. మండల కేంద్రమైన వీపనగండ్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ తో తాసిల్దార్, గోవర్ధనగిరి గ్రామంలో గ్రామ సర్పంచ్ ముంత జ్యోతి బిచ్చన్న యాదవ్ తో పాటు ఏపీవో అఫ్టర్ మునిషా బేగం మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలన్నారు. దీనివల్ల వాతావరణంలో కార్బన్డయాక్సైడ్ శాతం తగ్గి వాతావరణం కాలుష్యం కాకుండా ఉంటుందన్నారు. ఒక మొక్క వెయ్యి ప్రాణాలకు ఆసరానే భావనతో ముందుకు సాగితే మన భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించగలతామన్నారు. మానవ జీవనానికి గాలి, నీరు, నేల చెట్లు అత్యంత అవసరం అన్నారు. పెరుగుతున్న కాలుష్యం , అడవుల నరికివేత, ప్లాస్టిక్ వినియోగం, పకృతి వనరుల దుర్వినియోగం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది అన్నారు. దీనివల్ల వాతావరణ మార్పులు, అధిక ఉష్ణోగ్రతలు, కరువు, వరదలు వంటి సమస్యలు ఎదురవుతాయి అన్నారు. వట్టి పర్యావరణ కాపాడడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రమేష్ రెడ్డి, రాజశేఖర్ ఉపసర్పంచులు బాలపిరు, ఈశ్వరమ్మ వార్డు సభ్యులు సుబ్రహ్మణ్యం పెబ్బేటి మహేష్ తిరుపతి శ్యామల కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి గోపి తదితరులు పాల్గొన్నారు

ఫోటో మొక్కలు నాటుతున్న సర్పంచ్

రెండో వార్త

పాటు కాలువ ఆక్రమించడంపై తాసిల్దార్ కు వినతి

విజన్ ఆంధ్ర5 వీపనగండ్ల. మండల కేంద్రమైన వీపనగండ్ల గ్రామ పరిధిలో పాటు కాలువను కొందరు వ్యక్తులు ఆక్రమించుకోవడంపై తాసిల్దార్ కు గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ ఉప సర్పంచ్ బాలపిరు , వార్డు సభ్యులు, గ్రామస్తులు వినతి పత్రం ఇచ్చారు

# వడదెబ్బకు ఉపాధి హామీ కూలి మృతి

## - ఫారెస్ట్ నర్సరీలో పనులు ముగించుకొని వస్తుండగా ఆకస్మికంగా మృతి

(బల్మూర్)అచ్చంపేట జూన్ 5 ( విజన్ ఆంధ్ర) :అచ్చంపేట నియోజకవర్గం లోని మండల కేంద్రమైన బల్మూర్ కు చెందిన పంచుగుల తిమ్మయ్య (70) అనే వ్యక్తి ఉపాధి హామీ కూలీ పనులు చేసి మధ్యాహ్న సమయంలో తిరిగి వస్తుండగా శుక్రవారం వడదెబ్బకు గురై మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు స్థానికుల వివరాల ప్రకారం బల్మూరు తహసిల్దార్ కార్యాలయం వెనకాల ఉన్న ఫారెస్టు నర్సరీలో చెట్ల పెంపకం ఉపాధి హామీ కూలీగా చాలా రోజుల వాటర్ మెన్ గా పనిచేస్తున్నాడు రోజువారీగా పనులు ముగించుకొని వస్తున్న సమయంలో ఎండలు విపరీతంగా ఉండటంవల్ల వడదెబ్బతో రోడ్డుపై పడి ఆకస్మికంగా మృతి చెందాడు

అతనిని వెంటనే కుటుంబ సభ్యులు ప్రైవేట్ హాస్పిటల్ తరలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించడం జరిగింది సంఘటన స్థలానికి స్థానిక గ్రామ కార్యదర్శి లక్ష్మణ్ ఇతర ఉపాధి హామీ అధికారులు చేరుకొని కారణాలు తెలుసుకున్నారు తిమ్మయ్య బుడదెబ్బకు మృతి చెందినట్లు నిర్ధారించి సంబంధిత ఉన్నతాధికారులకు ప్రతిపాదన పంపిస్తామని తెలిపారు అదేవిధంగా తిమ్మయ్య చాలా కాలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకునిగా కార్యకర్తగా పనిచేయడం జరిగింది ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు ఆకస్మికంగా తిమ్మయ్య మృతి చెందడంతో పెద్దదిక్కు కోల్పోయామని కుటుంబ సభ్యులు తెలిపారు మా కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# తాడిచెర్లలో 99 రోజుల ప్రణాళికతో స్వచ్ఛ అవగాహన

## - స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుకుందాం సర్పంచ్ బండి స్వామి, కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి

మల్హర్, జూన్ 05 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్లలో స్థానిక సర్పంచ్ బండి స్వామి ఆధ్వర్యంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలకు 'స్వచ్ఛ తెలంగాణ' కార్యక్రమంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండి స్వామి, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద తడి చెత్తను ఆకుపచ్చ డబ్బాలో, పొడి చెత్తను నీలం రంగు డబ్బాలో వేర్వేరుగా విభజించి పంచాయతీ ట్రాక్టర్లకు అందజేయాలని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించి గ్రామాలను స్వచ్ఛంగా మార్చుకోవాలని వివరించారు. అనంతరం ఉపాధి పని ప్రదేశంలో సర్పంచ్, కార్యదర్శి, వార్డు సభ్యులు కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని కూలీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు, వార్డు సభ్యులు ఇందారపు సారయ్య, మేనం సంగీత రాకేష్, కామ బాపు, నాయకులు కొత్తగొల్ల రాజయ్య వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, పంచాయతీ సిబ్బంది మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌కు చెక్.. పర్యావరణ పరిరక్షణకు చేవెళ్ల మున్సిపాలిటీ కఠిన చర్యలు



చేవెళ్ల, జూన్ 05 (విజన్ ఆంధ్ర): స్వచ్ఛమైన పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ యాదగిరి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లపై సంపూర్ణ నిషేధం అమల్లో ఉందన్నారు. పట్టణంలోని కిరాణా దుకాణాలు, కూరగాయల మార్కెట్లు, హోటళ్లు, ఫంక్షన్ హాళ్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. నిషేధిత ప్లాస్టిక్ విక్రయం లేదా వినియోగం గుర్తిస్తే భారీ జరిమానాలు విధించడంతో పాటు, పునరావృత ఉల్లంఘనలకు పాల్పడే వ్యాపార సంస్థల లైసెన్సులు రద్దు చేసే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, వ్యాపారులు పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను స్వీకరించి పరిశుభ్రమైన చేవెళ్ల నిర్మాణానికి సహకరించాలని ఆయన కోరారు.

# వాంబే హౌసింగ్ పథకం కింద రూ.60 వేలు చెల్లించిన పేదలకు న్యాయం చేయాలి

సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఐలాపురం రాజశేఖర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 5, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): వాంబే హౌసింగ్ పథకం కింద డీడీల రూపంలో రూ.60 వేల వరకు చెల్లించిన పేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని సీపీఎం నాయకులు హౌసింగ్ పీడీ పి వి ఆర్ మూర్తికి వినతిపత్రం అందజేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ మండలానికి చెందిన పలువురు పేదలు 2003లో అప్పటి ప్రభుత్వం వాంబే హౌసింగ్ పథకం కింద ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పడంతో లబ్ధిదారుల వాటాగా రూ.60 వేల వరకు డీడీల రూపంలో చెల్లించారని తెలిపారు. అయితే ఇంతకాలం గడిచినా వారికి ఇళ్లు ఇవ్వకపోవడంతో తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఐలాపురం రాజశేఖర్ విమర్శించారు. ఈ వ్యవహారంలో అప్పటి అధికారుల నిర్లక్ష్యం, వైఫల్యం కారణంగా పేదలు నష్టపోయారని అన్నారు. ప్రస్తుతం ప్రజాపాలన ప్రభుత్వం స్పందించి అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించి న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన హౌసింగ్ పీడీ మూర్తి స్పందిస్తూ, అంశంపై విచారణ జరిపించి అర్హులైన పేదలకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యురాలు ఎ. విజయ, బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.

# కాలువల మరమ్మత్తులపై ప్రత్యేక దృష్టి ఎమ్మెల్యే కుంభం

బీబీనగర్ 05/జూన్ (విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలో ని రహదారి బంగ్లాలో రైతుల కోసం బునాదిగాని కాలువ మరమత్తులకు పై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మక్త అంతారం నుండి ధర్మారం వరకు గైడ్ వాల్స్ , మరమ్మత్తుల గురించి అక్కడక్కడ కలవట్ల కూలిపోవడం జరిగింది ఎర్రగుంట వద్ద రెగ్యులేటర్ కూలిపోవడం జరిగింది కాల్వ అడ్డంగా ఉండడంతో మగ్గంపల్లి ధర్మారం నీళ్లు పోవడం లేదు ఇవన్నీ పర్యటనలో భాగంగా చూసాం గురించి కాలువలకు డామేజ్ జరిగినందువలన నెలగడు లోపల శాశ్వత నూతన స్ట్రక్చర్ పరిష్కారం కోసం ఈ సమావేశం నిర్వహించామని తెలిపారు తొందరగా పనులను ప్రారంభించి సకాలంలో నీళ్లు రైతులకు అందించాలని జిల్లా అధికారులను కోరారు తెలిపారు ఈసారి రైతులందరూ సహకరించి పంట లేటుగా వేసుకోవాలని క్రింది స్థాయి రైతుల వరకు నీళ్లు అందిస్తామని తెలిపారు రైతుల కోసం మా ప్రభుత్వం పనిచేస్తుందని మాట్లాడారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మండల తాసిల్దార్ మాజీ జడ్పీ చైర్పర్సన్ కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు రామాంజనేయులు గౌడ్ గోలి పింగళి రెడ్డి మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ కార్యవర్గ సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీనాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గాలిదుమారం విద్యుదాఘాతానికి మూడు పశువుల మృతి

బెల్లంపల్లి జూన్ 5 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లి గ్రామంలో గాలిదుమారం, వర్షం కారణంగా విద్యుత్ స్తంభం విరిగి తీగలు నేలపై పడటంతో మూడు పశువులు మృతి చెందాయి. గ్రామానికి చెందిన రైతు యాదనవేని పెద్ద మల్లయ్యకు చెందిన రెండు బర్రెలు, ఒక దూడ శుక్రవారం ఉదయం మేతకు వెళ్లిన సమయంలో నేలపై ఉన్న విద్యుత్ తీగలకు తాకి అక్కడికక్కడే మృతిచెందాయి.

సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ జడి మహేశ్వర్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం వెటర్నరీ వైద్యాధికారులు, విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

మృతి చెందిన పశువుల విలువ సుమారు రూ. 1.80 లక్షలు ఉంటుందని గ్రామస్థులు తెలిపారు. దీంతో రైతుకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లింది. బాధిత రైతును సర్పంచ్ జాడి మహేష్ పరామర్శించి ప్రభుత్వ నుండి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# షాద్‌నగర్ ఎల్ఐసీ కార్యాలయాన్ని మెయిన్ బ్రాంచిగా మార్చాలి

**-యాఫీ మహాసభలను విజయవంతం చేద్దాం.**

**- యాఫీ హైదరాబాద్ డివిజనల్ కౌన్సిల్ అధ్యక్షుడు కే. సుదర్శనం**



షాద్ నగర్, విజన్ ఆంధ్రా జూన్ 5 : షాద్‌నగర్‌లోని ఎల్ఐసీ కార్యాలయాన్ని మెయిన్ బ్రాంచిగా అప్‌గ్రేడ్ చేసి పాలసీదారులకు అన్ని సేవలను స్థానికంగానే అందుబాటులోకి తీసుకురావాలని లియాఫీ (లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) హైదరాబాద్ డివిజనల్ కౌన్సిల్ అధ్యక్షుడు కే. సుదర్శనం కోరారు. పట్టణంలోని హోటల్ కృతుంగలో నిర్వహించిన ఎల్ఐసీ ఏజెంట్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం పాలసీదారులు అనేక సేవల కోసం జడ్చర్లకు వెళ్లాల్సి వస్తోందని, షాద్‌నగర్ కార్యాలయాన్ని మెయిన్ బ్రాంచిగా మార్చితే ఈ ఇబ్బందులు తొలగిపోతాయని అన్నారు.

లియాఫీ హైదరాబాద్ డివిజనల్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి గూడె శీనయ్య, కోశాధికారి దేవేందర్ మాట్లాడుతూ పాలసీదారులు, ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి లియాఫీ నిరంతరం పోరాటాలు చేస్తోందన్నారు. పాలసీల ప్రీమియంపై జీఎస్టీ తొలగింపునకు చేపట్టిన ఉద్యమాలు ఫలించాయని పేర్కొన్నారు. ఏజెంట్లకు జనరల్ ఇన్సూరెన్స్ సేవలు అందించే విషయంలో కూడా ఫెడరేషన్ కీలక పాత్ర పోషించిందన్నారు. ఏజెంట్లు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 17, 18 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం షాద్‌నగర్--జడ్చర్ల బ్రాంచి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బ్రాంచి అధ్యక్షుడిగా డి. రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎం.డి. మజర్ అహ్మద్, కోశాధికారిగా జి. మల్లికార్జున్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కేతావత్ రవీందర్, హైదరాబాద్ డివిజన్ ఉపాధ్యక్షుడిగా ఎం. సాయిరెడ్డి, డివిజన్ జాయింట్ సెక్రటరీగా సురేష్ బాబు, బ్రాంచి అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా కమల్ కిషోర్ శర్మ, బ్రాంచి జాయింట్ సెక్రటరీగా సత్యం, పీఆర్‌వోగా కే. ఆర్. నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా టి. వెంకట్ రంగారెడ్డి, ఈసీ సభ్యుడిగా ఆంజనేయులు ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో ఎల్ఐసీ ఏజెంట్లు పాల్గొన్నారు.

# బాలికపై సామూహిక లైంగిక దాడి కేసు

**తండ్రి, కుమారుడికి యావజ్జీవ కారాగార శిక్ష**

**పోక్సో ప్రత్యేక న్యాయస్థానం సంచలన తీర్పు**

**బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం**

**నిందితులకు జరిమానా..**

**చెల్లించకపోతే అదనపు జైలు శిక్ష**





పేట్ బషీరాబాద్, జూన్ 5 (విజన్ ఆంధ్ర): బాలికపై సామూహిక లైంగిక దాడికి పాల్పడిన తండ్రి, కుమారుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ మేడ్చల్‌లోని పోక్సో ప్రత్యేక న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. చిన్నారులపై లైంగిక నేరాలకు పాల్పడే వారికి చట్టం ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో ఈ తీర్పు మరోసారి స్పష్టం చేసింది. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2023లో నమోదైన క్రైమ్ నంబర్ 690/2023 కేసుపై విచారణ జరిపిన మేడ్చల్ ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి కె. వెంకటేష్ శుక్రవారం తీర్పు వెల్లడించారు. కేసులో ప్రధాన నిందితులైన శివకుమార్ (42), అతని కుమారుడు శామ్యూల్ అలియాస్ సమేల్ (19)లపై ప్రాసిక్యూషన్ సమర్పించిన ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, వైద్య నివేదికలను పరిశీలించిన న్యాయస్థానం వారిని దోషులుగా నిర్ధారించింది. నిందితులను భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ) సెక్షన్ 376(డీబీ)తో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 5(జీ), 5(ఎం) రీడ్ విత్ సెక్షన్ 6 కింద దోషులుగా తేల్చిన కోర్టు, ఇద్దరికీ యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. అదనంగా ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున జరిమానా విధించగా, జరిమానా చెల్లించని పక్షంలో మరో ఏడాది సాధారణ కారాగార శిక్ష అనుభవించాలని ఆదేశించింది. బాధిత బాలిక భవిష్యత్తు, పునరావాసాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) ద్వారా రూ. 5 లక్షల పరిహారం అందించాలని కూడా న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు దర్యాప్తును అప్పటి పేట్ బషీరాబాద్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జి. ప్రశాంత్ సమర్థవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం ఆయన మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వోగా విధులు నిర్వహిస్తున్నారు. విచారణ సందర్భంగా ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి. విజయ్ రెడ్డి బలమైన వాదనలు వినిపించి నిందితుల దోషిత్వాన్ని రుజువు చేయడంలో కీలక పాత్ర పోషించారు. కేసు దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, కోర్టు విచారణలో పేట్ బషీరాబాద్ ఎస్‌హెచ్‌వో కె. విజయ వర్ధన్, సీడీఓ ఎస్. నారాయణరావు, కానిస్టేబుల్ ఎం. రాజు, లియాజన్ అధికారి డబ్ల్యూపీసీ యు. మౌనిక తదితరులు సమన్వయంతో పనిచేసినట్లు పోలీసులు తెలిపారు.

బాలలపై నేరాలకు కఠిన శిక్షలే హెచ్చరిక

పోక్సో చట్టం కింద నమోదయ్యే కేసుల్లో శాస్త్రీయ దర్యాప్తు, పటిష్ఠమైన సాక్ష్యాధారాలు, సమర్థవంతమైన ప్రాసిక్యూషన్ ద్వారా నేరస్థులకు శిక్షలు ఖరారు చేయవచ్చని ఈ తీర్పు మరోసారి రుజువు చేసింది. బాలలపై లైంగిక నేరాలకు పాల్పడే వారికి ఇటువంటి తీర్పులు గట్టి హెచ్చరికగా నిలుస్తాయని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# మొక్కల పెంపకమే పర్యావరణ పరిరక్షణకు మూలం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

చేవెళ్ల, జూన్ 05 (విజన్ ఆంధ్ర): భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కాలే యాదయ్య మాట్లాడుతూ... ప్రకృతి సంరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఒక్క మొక్క నేడు నాటితే అది రేపటి తరాలకు జీవనాధారంగా మారుతుందని పేర్కొన్నారు. చెట్లు ప్రాణవాయువును అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా కాలుష్య నియంత్రణతో పాటు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, బండారి శైలజ రెడ్డి, మంగలి కళ్యాణియాదగిరి, గోపాల్ రెడ్డి, దయాకర్, మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, నాయకులు శ్రీనివాస్ గౌడ్, పాండు యాదవ్, మల్లారెడ్డి, మధుసూదన్ గుప్తా, కర్నే శివప్రసాద్, పడాల ప్రభాకర్, శంకర్, ఖదీర్ హుస్సేన్, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ మహిళా విభాగం కార్యదర్శులుగా హేమలత, విజయలక్ష్మి....

### హర్షం వ్యక్తం చేసిన హుస్నాబాద్ ఆర్యవైశ్యులు...



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 5 : తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ మహిళా విభాగం కార్యదర్శులుగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన మాడిశెట్టి హేమలత, నార్ల విజయలక్ష్మి ఎన్నిక కావడం పట్ల జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చొల్లేటి లత, హుస్నాబాద్ ఆర్య వైశ్య యువజన విభాగం అధ్యక్షుడు కంభంపాటి సందీప్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన హేమలత, విజయలక్ష్మి ఆర్య వైశ్యుల సంక్షేమం, సంఘం అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయిలో మహిళా విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ, సంఘం చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ముందుండాలని సూచించారు. వీరిరువురు తమ పదవీకాలంలో సేవా కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాల ద్వారా ఆర్య వైశ్య సమాజానికి మరింత గుర్తింపు తీసుకురావాలని కోరుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే నూతన బాధ్యతలు చేపట్టిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గిరిజన గ్రామ యువకులకు వాలీబాల్, నెట్ ను పంపిణీ చేసిన ఎస్ఐ



జన్నారం, జూన్ 05 (విజన్ ఆంధ్ర) : గిరిజన గ్రామ యువకులకు ఎస్ఐ ఉదయ్ కిరణ్ వాలీబాల్, నెట్ ను పంపిణీ చేశారు. జన్నారం మండలంలోని గిరి జన గ్రామమైన లోతొర్రె యువకులకు శుక్రవారం రో జున ఎస్ఐ ఉదయ్ కిరణ్, గ్రామ సర్పంచ్ బోడ శం కర్ నాయక్ తో కలసి వాలీబాల్, నెట్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీ డలు శారీరక దృఢత్వం తోపాటు క్రమశిక్షణ మైత్రి బంధాన్ని పెంపొయిందిస్తాయని అన్నారు. యువ త ఒక లక్ష్యాన్ని ఎంచుకొని చదువుతోపాటు క్రీడల లో సైతం రాణిస్తే బంగారు భవిష్యత్తు వుంటుంద ని సూచించారు. యువకులు చేడు వ్యాసనాలు, మత్తు పదార్థాల బారిన పడకుండా వున్న ఊరికి క న్నా తల్లిదండ్రులకు మంచి పేరు తీసువచ్చే విధం గా ప్రయత్నాలు చేయాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని 15 సంవత్సరాలు పైబడిన ఆడ పిల్లల కు సైకిల్ పోటీలు నిర్వహించి బహుమతులు అం దజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాధవి జ్ఞానేశ్వర్, కార్యదర్శి రమేష్ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### - ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన వెడ్మ బొజ్జు పటేల్

ఉట్నూర్, జూన్ 05, (విజన్ ఆంధ్ర) : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మొక్కలు నాటిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. ప్రతి ఒక్కరు ఒక్కో మొక్క నాటాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, కలుషితం అవుతున్న ప్రకృతిని మొక్కలు నాటి కాపాడాల్సిన బాధ్యత ప్రజలందరిది అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఆటలో గెలుపు ఓటములు సహజమే

### - ఓటమిని అంగీకరించి, మరో విజయానికి నిజమైన సిద్ధం కావడమే క్రీడా స్ఫూర్తి కి నిదర్శనం

### - ఎమ్మెల్యే కాలే యాదయ్య

శంకర్పల్లి జూన్ 5 (విజన్ ఆంధ్ర ): ప్రతి ఆటలో గెలుపు ఓటములు సహజమేనని,ఓటమిని అంగీకరించి మరో విజయానికి సిద్ధం కావడమే క్రీడా స్ఫూర్తి కి నిదర్శనమని చేవెళ్ల శాసనసభ్యులు కాల యాదయ్య గారు అన్నారు. శంకర్పల్లి మండలంలోని మోతుల గ్రామంలో వేసవి శిక్షణ శిబిరం వాలీబాల్ 2026 ముగింపు సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశా. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక దృఢత్వానికి ఎంతగానో ఉపకరిస్తాయని ఇలాంటి క్రీడల నిర్వహణకు ఈ సంవత్సరం తమ వంతు సంపూర్ణ సహకారాన్ని సహకరించిన గ్రామ సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్ మోకిల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌండ్ర సత్యం మరియు కుమ్మెర రాజు అలాగే ప్రతి సంవత్సరం వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న క్యాంపు ఇన్చార్జి మరియు తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సామాజిక కార్యకర్త పాప గారి ఆశీర్వాదములను అభినందించారు. ఇట్టి సీనియర్ వాలిబాల్ క్రీడలో ఎనిమిది జట్లు పాల్గొనగా మోకిల తాండ ప్రథమ బహుమతిని ,మోకిలా ద్వితీయ బహుమతిని గెలుపొందారు. విజేతలకు ట్రోఫీతో పాటు బహుమతిగా 20,000 నగదును ద్వితీయ బహుమతిగా ట్రోఫీతో పాటు 12 వేల రూపాయల నగదును అందజేశారు. అలాగే జూనియర్ విభాగంలో 6 జట్లు పాల్గొనగా పొద్దుటూరు చందన జట్టు ప్రథమ బహుమతిని సాధించగా, ద్వితీయ బహుమతిని నందకిషోర్ జట్టు సాధించారు. ఈ ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మున్సిపల్ చైర్మన్ శాత ప్రవీణ్ కుమార్, శంకర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి గోపులారం సర్పంచ్ రవీందర్ రెడ్డి ఇరుకుంట తండా సర్పంచ్ కిషన్ నాయక్ మరియు చంద్రమౌళి వార్డు సభ్యులు ఎండి ఆజం, దేవేందర్ రెడ్డి , మోకిలా సొసైటీ డైరెక్టర్ జి.శ్రీనివాస్, పాపగారి పాపయ్య ఎండి వాజిద్ వెంకటేష్ సంజయ్ వై నర్సింలు డేవిడ్ సురేందర్ మహిపాల్ ప్రేమ్ కుమార్ కృష్ణ లింగశీ,శిక్షకుడు డేవిడ్, రిఫరీ కిరణ్ కుమార్ మరియు వివిధ గ్రామాల క్రీడాకారులు క్రీడాభిమానులు యువకులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గ్రామాల పైన ఫారెస్ట్ అధికారుల ఆంక్షలు అభివృద్ధిని అడ్డుకోవడమే -ఎమ్మెల్యే బొజ్జు

### -పెంబి మండలం ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది

### - నిరవదిక ఆదివాసుల దీక్షలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



పెంబి, జూన్ 05, (విజన్ ఆంధ్ర) : పెంబి మండలం ఆదివాసీ గ్రామాల ప్రజలు అటవీ శాఖ కార్యాలయం ముందు చేస్తున్న నిరవదిక సమ్మె లో వారి సమస్యలు తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. ఎమ్మెల్యే బొజ్జు మాట్లాడుతూ పెంబి మండల ఆదివాసీ గ్రామల పైన అటవీ అధికారుల ఆంక్షలు, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవడమే అని, గ్రామస్తులు చేస్తున్న ధర్నాకి నా మద్దతు ఉంటుంది, మన హక్కుల కోసం కోట్లాడితేనే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వంకి సంబంధించిన అటవీ శాఖ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకుంటుందని అన్నారు. అటవీ శాఖ ఆంక్షలతో ఇబ్బంది పడుతున్న గ్రామస్తులతో వారి సమస్య పరిష్కారానికి చేస్తున్న పోరాటంలో నేను కూడా అటవీ అధికారుల పైన పోరాటానికి సిద్ధం అన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుంది ప్రతిపక్షలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మకూడదు, గత ప్రభుత్వంలో 10 సంవత్సరాలు చేయని ఎన్నో పనులు ప్రజా ప్రభుత్వం పూర్తి చేస్తుంది అన్నారు.

## నాటు సారా విక్రయాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

### --9 లీటర్ల నాటుసారా,3 లీటర్ల బెల్లం పానకం సీజ్.

### --ముగ్గురిపై కేసు నమోదు, 9 మంది అనుమానితుల బైండోవర్.

### --వెల్లడించిన తాండూరు ఎక్సైజ్ ఇన్చార్జి సిఐ రాణి.



తాండూరు, జూన్ 5 (విజన్ ఆంధ్ర,) జిల్లా మధ్య నిషేధ మరియు అబ్కారీ అధికారి కే .విజయభాస్కర్ గారి ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యం లో దాడులు నిర్వహించి తాండూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో (03 ) నాటుసారా కేసు నమోదు చేసినట్లుగా తాండూర్ ఎక్సైజ్ ఇన్చార్జి సీఐ ఎన్ రాణి తెలిపారు. వివరాల ప్రకారం కొత్లాపూర్ తండా, వాల్య నాయక్ తండా మరియు బాబు నాయక్ తండా లకు చెందిన నాటు సారాయి తయారీ దారులు అమ్రీయా నాయక్, తులసిబాయి, రెడ్య నాయక్ ల వద్ద (09) లీటర్ల నాటు సారాయిని సీజ్ చేసినట్లు మరియు (300) లీటర్ల బెల్లం పానకం సిజ్ చేసి ధ్వంసం చేసినట్లు,ఈ విధంగా నాటు సారా తయారు చేయడం విక్రయించడం రవాణా చేయడం చట్ట రిత్యా నేరమని తెలిపి వారి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారిని మరియు ఇతర అనుమానిత వ్యక్తులను (09) మందిని బషీరాబాద్ తాసిల్దార్ ముందు హాజరు పరిచి బైండో వర్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ నాటు సారాయి తయారుచేసిన విక్రయించిన కలిగి ఉన్న రవాణా చేసిన ఈ నెంబర్ కు 8712658754 సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.

## కోహెడ పండ్ల మార్కెట్ శంకుస్థాపనకు రైతులు తరలిరావాలి

చేవెళ్ల, జూన్ 05 (విజన్ ఆంధ్ర): ముఖ్యమంత్రి చేతుల మీదుగా శనివారం కోహెడలో జరగనున్న పండ్ల మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు. రంగారెడ్డి జిల్లా రైతులకు ఉపయోగపడే ఈ పండ్ల మార్కెట్ భవిష్యత్తులో వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలకు మరింత తోడ్పాటునందిస్తుందని వారు తెలిపారు. శనివారం నిర్వహించనున్న శంకుస్థాపన కార్యక్రమానికి వెళ్లేందుకు చేవెళ్ల మండలంలోని వివిధ గ్రామాల నుంచి మధ్యాహ్నం 1 గంటకు ప్రత్యేక బస్సులు బయలుదేరనున్నాయని పేర్కొన్నారు. రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## బోధన్ రూరల్ ఎస్ఐ గా రాజశేఖర్...



బోధన్, జూన్05 (విజన్ ఆంధ్ర) : బోధన్ రూరల్ ఎస్ఐ గా రాజశేఖర్ శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. మాక్లూర్ ఎస్ఐ గా విధులు నిర్వహించిన ఆయన బోధన్ కు బదిలీ పై వచ్చారు. బోధన్ రూరల్ ఎస్ఐ గా పనిచేసిన మచ్చేందర్ రెడ్డి నిజామాబాద్ సీసీఎస్ కు బదిలీ అయ్యారు.

## గురజాల క్లస్టర్ ఏఈవోగా గౌసియా బేగం



బెల్లంపల్లి జూన్ 5 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం గురజాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా గౌసియా బేగం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన కె. శ్రీను భీమిని మండలం కేస్లాపూర్ క్లస్టర్‌కు బదిలీ కాగా, పెంచికల్‌పేట మండలం చెద్వాయి క్లస్టర్ నుంచి బదిలీపై వచ్చిన గౌసియా బేగం మాట్లాడుతు రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వ్యవసాయ సేవలు అందిస్తానని తెలిపారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం 9281036337 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## రూ.5 లక్షలతో కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభం

బెల్లంపల్లి జూన్ 05 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి బస్తీ 19వ వార్డులో కుంగిపోయిన కల్వర్టు స్థానంలో నూతన కల్వర్టు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. మున్సిపల్ గ్రాంట్ నిధుల నుంచి రూ.5 లక్షలు కేటాయించగా, మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి గురువారం భూమిపూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ సిమ్రాన్ షేక్ మాట్లాడుతూ, కల్వర్టు కుంగిపోవడంతో ప్రజలు, వాహనదారులు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను స్థానిక చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా, . సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను కోరగా, స్పందించిన ఎమ్మెల్యే,

మున్సిపాలిటీ ద్వారా రూ.5 లక్షల నిధులు మంజూరు చేసి నూతన కల్వర్టు నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి వివరించారు. కల్వర్టు నిర్మాణం పూర్తయిన అనంతరం స్థానిక ప్రజల రాకపోకలకు ఉన్న ఇబ్బందులు తొలగి, బస్తీవాసులకు సౌకర్యవంతమైన రవాణా మార్గం అందుబాటులోకి వస్తుందని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, వార్డు కౌన్సిలర్ సిమ్రాన్ షేక్, స్థానిక నాయకులు, బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికల గురుకులంలో ప్రవేశాలు ప్రారంభం

కాటారం, జూన్ 5 (విజన్ ఆంధ్ర): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం కస్తూర్బా గాంధీ బాలికలు గురుకులం జూనియర్ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయని గురుకులం ప్రత్యేక అధికారిని ఎస్ పుణ్యవతి తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలో 40 సీట్లు, ఏడవ తరగతిలో 25 సీట్లు, ఎనిమిదో తరగతిలో 10 సీట్లు, 9వ తరగతిలో ఏడు సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అలాగే ఈ ఏడాది ఇంటర్ సిఈసి మొదటి సంవత్సరం, ఎంపీహెచ్‌వ మొదటి సంవత్సరంలో 40 సీట్ల చొప్పున ఖాళీలు ఉన్నాయని వివరించారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు మహ ముత్తారం కస్తూర్బా గురుకులంలో సంప్రదించాలని సూచించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం విద్యా బోధన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# కేతకి సంగమేశ్వర ఆలయ అభివృద్ధిపై జగదీశ్వర్ పాటిల్ ఆందోళన

### - రథం గోపురం మరమ్మతులు, అభివృద్ధి పనులపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్

జహీరాబాద్ జూన్ 5 (విజన్ఆంధ్ర) : ఝరాసంగం మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధిపై మాజీ మండల్ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు జగదీశ్వర్ పాటిల్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత మహాశివరాత్రి జాతర సందర్భంగా ఆలయ రథం గోపురం దెబ్బతిన్నప్పటికీ నాలుగు నెలలు గడిచినా ఇప్పటివరకు మరమ్మతు పనులు చేపట్టలేదని ఆయన విమర్శించారు. ఏటా కోట్ల రూపాయల ఆదాయం వచ్చే ఆలయ అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగడం లేదని పేర్కొన్నారు. ఆలయం ఉన్న గ్రేడ్‌కు అనుగుణంగా పూర్తిస్థాయి కార్యనిర్వాహణాధికారి (ఈఓ)ని నియమించాలని డిమాండ్ చేశారు. స్థానికంగా పనిచేస్తున్న ఈఓ కారణంగా ఆలయ అభివృద్ధి కుంటుపడుతోందని ఆరోపించారు. ఆలయంలో కొందరిని అక్రమంగా సిబ్బందిగా నియమించారంటూ దేవాదాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. అలాగే మహాశివరాత్రి జాతర ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే చలువ పందిళ్లకు గత రెండు సంవత్సరాలుగా టెండర్లు నిర్వహించకుండా నిబంధనలకు విరుద్ధంగా కేటాయింపులు జరిగినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఆలయ పరిసరాల్లో షెడ్లు, ఇతర అభివృద్ధి పనులు దాతల సహకారంతో నిర్మించినప్పటికీ, ప్రస్తుత ఈఓ హయాంలో దాదాపు రూ.3.5 నుంచి రూ.4 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు చూపిస్తున్నారని, దీనిపై సమగ్ర విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, దేవాదాయ శాఖ అధికారులను కోరారు. ఈ అంశంపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఆలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని జగదీశ్వర్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

# అమ్మ పేరుతో మొక్క నాటి భవిష్యత్‌కు పచ్చని కానుక అందిద్దాం

### - కృష్ణ గౌడ్, డా. మల్గారి వైభవ్ రెడ్డి

### - పచ్చదనం కోసం బీజేపీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



చేవెళ్ల, జూన్ 05 (విజన్ ఆంధ్ర): పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని బీజేపీ జిల్లా కార్యదర్శి కృష్ణ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. మల్గారి వైభవ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం చేవెళ్ల పట్టణంలోని వెంకటేశ్వర పుష్కరిణి (గుండం) ప్రాంగణంలో మొక్కల నాటడం, శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలన 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా నాయకులు మొక్కలు నాటి పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రకృతి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రాణుల మనుగడకు ప్రకృతే జీవనాధారమని, పుడమి పచ్చగా ఉంటేనే ప్రతి జీవి సుభిక్షంగా ఉంటుందని అన్నారు. భావితరాలకు మంచి జరగాలంటే ఇప్పటి నుంచే పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, ప్రకృతితో మమేకమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్యమని, కాలుష్య ప్రభావాల నుంచి రక్షించుకోవాలంటే విస్తృతంగా మొక్కలు నాటాలని తెలిపారు. భావితరాలకు అమూల్యమైన సంపదను అందించాలంటే వృక్ష సంపద పెంపుదలే సరైన మార్గమని అన్నారు. ప్రతి కుటుంబం తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, దేవుని శర్వలింగం, అడెల్ల శ్రీనివాస్, జై శంకర్, రామన్నగూడ కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్, చేవెళ్ల కౌన్సిలర్ మనిషా అనంత్ రెడ్డి, నాయకులు పత్తి సత్యనారాయణ, పీసరి శ్రీకాంత్ రెడ్డి, చేగురి ప్రవీణ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, వెంకటేష్ పాగ, వడ్డే గణేష్, జయసింహా రెడ్డి, రాఘవేందర్ చారి, పురుషోత్తం రెడ్డి, గోవర్ధన్, రవి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్కేపీ ఏరియా ఆసుపత్రికి పర్యావరణ అవార్డు

మందమర్రి/రామకృష్ణాపూర్, విజన్ ఆంధ్ర (జూన్ 5) : మందమర్రి ఏరియాలోని ఆర్కేపీ సింగరేణి ఏరియా ఆసుపత్రికి రాష్ట్ర ప్రథమ స్థాయిలో అవార్డు లభించింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ మధు కుమార్ అవార్డు అందుకున్నారు. పర్యావరణ పరిరక్షణ,పరిశు భ్రత,పర్యావరణ రహిత చర్యలను సమర్థవంతంగా అమలు చేసినందుకు ఈ అవార్డు లభించిందన్నారు.




## రెండో విడతలోనైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి.

### - మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తౌటు సంజీవ్

జన్నారం, జూన్ 05 (విజన్ ఆంధ్ర) : రెండో విడత లోనైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చే యాలని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కార్య దర్శి తౌటు సంజీవ్ అన్నారు. శుక్రవారం రోజున జన్నారం మండలకేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేండ్లగూడ గ్రామంలో మొదట విడ త ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అర్హతలు వున్న వారికి ఇవ్వకుండా అమ్ముకున్నారని ఆరోపించా రు. రెండో విడతలోనైన మండలంలో అర్హతలు ఉన్నవారికే అధికారులు ఇండ్లు మంజూరు చేయా లని లేనియెడల ఎంపిడిఓ కార్యాలయం ముందర దీక్ష చేపడతానని హెచ్చరించారు.



## పెన్షన్ దారులు ముఖ గుర్తింపు చేసుకోవాలి...

### మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ..



బోధన్, జూన్ 05(విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వం చీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్ (సెర్ప్) తెలంగాణ ఆదేశాల ప్రకారం బోధన్ పట్టణంలోని చేయూత పెన్షన్ లబ్దిదారులు (బ్యాంకు ద్వారా పెన్షన్ పొందుతున్న వారు) ఈ నెల 10 లోపల ముఖ గుర్తింపు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రములో భాగంగా ప్రతి మూడు వార్డులకు కలిపి ఒక వార్డ్ ఆఫీసర్ ను నియమించడం జరిగిందన్నారు. పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయములో కూడా ఒక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున బోధన్ పట్టణ చేయుత పెన్షన్ లబ్దిదారులు ముఖ గుర్తింపు చేసుకోవాలని ఆయన సూచించారు.

## డ్రైనేజీల్లో పూడిక తీసిన వెంటనే మరుగును డంపింగ్ యార్డ్ కు తరలించాలి

### - మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత



మధిర,జూన్5(విజన్ఆంధ్ర )ప్రజా ఆరోగ్యానికి ఎటువంటి ఇబ్బందులు రానివ్వబోనని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత స్పష్టం చేశారు.మధిర మున్సిపాలిటీలో ఉన్న అన్ని డ్రైనేజీల్లో మురుగునీరునిల్వకుండా,దోమలుపెరగకుండా,ముందస్తు చర్యలు చేపట్టి కాలువల్లో పూడిక తీయిస్తున్నామని తెలిపారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు తడి,పొడి చెత్త సేకరణతో పాటు వార్డులో జరుగుతున్న డ్రైనేజీలొ పూడికతీత పనులను శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సుజాత మాట్లాడుతూ,కార్మికులు డ్రైనేజీలోంచి తీసిన పూడిక మట్టిని వెంటనే మున్సిపల్ వాహనాల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించాలని అధికారులను ఆదేశించారు.డ్రైనేజీల్లో పూడిక తీస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడిన సుజాత పూడిక తీసేటప్పుడు,మురుగునీ డంపింగ్ యార్డుకు తరలించేటప్పుడు,బ్లీచింగ్ చల్లేటప్పుడు తప్పనిసరిగా చేతి తొడుగులు,మాస్క్,బూట్లు, ధరించాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోన ధని కుమార్,వార్డు కౌన్సిలర్లు, నకరికంటి రాజేశ్వరి,శ్రీపాలా శెట్టి వెంకట్రావు,మున్సిపల్ శానిటేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 2వ డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీ బొడ్డురాయి సెంటర్ లో నూతన పవర్ డ్రిల్ బోర్ ఏర్పాటు..

పాల్వంచ ప్రతినిధి, జూన్ 5(విజన్ ఆంధ్ర) : 2వ డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీ బొడ్డురాయి సెంటర్ లో కార్పొరేటర్ భవిత కిరణ్ మాలంపాటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన పవర్ డ్రిల్ బోర్ నిర్మాణానికి ముఖ్య అతిథులుగా గౌరవ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితా కుమారి , 5వ డివిజన్ కార్పొరేటర్ నూకల సరిత . మరియు 1వ డివిజన్ కార్పొరేటర్ సుగుణ రెడ్డి లు విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మెట్టు శ్రీనివాస్ రెడ్డి, ముద్రబోయిన శ్రీనివాస్, గుండా శేఖర్ రెడ్డి, గల్లా రాహుల్, కాటి స్వామి, అజ్మీర చరణ్, మాలంపాటి సుజన్ కుమార్, గంట సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీకి ప్రశంస పత్రం

బోథ్, జూన్ 5. (విజన్ ఆంధ్ర) : ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా శుక్రవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జెడ్పీ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీకి ప్రశంస పత్రంను అందజేశారు. సొసైటీ ఆధ్వర్యంలో ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ అభివృద్ధి, బోథ్ ప్రాంత పర్యాటక ప్రగతికి విశేష కృషి చేసినందుకు జిల్లా కలెక్టర్, జిల్లా అటవీ శాఖ అధికారి, జిల్లా ఎస్పీ ల చేతుల మీదుగా సొసైటీ సభ్యులు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు షేక్ అలీ మాట్లాడుతూ బోథ్ ప్రాంతంలో నెలకొన్న జీవ వైవిధ్యత, సహజ సిద్ధంగా ఏర్పడిన జలపాతాలను ప్రపంచం ముందు నిలిపి ఈ ప్రాంతంలో ఎకో టూరిజంను పెంపొందేలా తమ సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. ఈ పురస్కారం తమపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో బోథ్ ప్రాంతంలోని ప్రకృతి సంపదను కాపాడటంతో పాటు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి,



పర్యావరణ అవగాహన కార్యక్రమాలు, యువతలో ప్రకృతి పట్ల చైతన్యం కల్పించేందుకు మరిన్ని కార్యక్రమాలను చేపడతామని అన్నారు. ప్రకృతి పరిరక్షణ కోసం ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు వెండి పృథ్వీ, అబ్దుల్ రావుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పెంచుదాం... కాలుష్యాన్ని తగ్గిద్దాం

మధిర,జూన్5(విజన్ ఆంధ్ర)ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని షేర్ చేయూత మత్తు పదార్థదాల పునరావాస కేంద్రంలో సంస్థ డైరెక్టర్ గోపాలరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మున్సిపాలిటీ చైర్ పర్సన్ శ్రీమతి సామినేని సుజాత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని దానివలన భవిష్యత్తు తరాలకు సహజ వనరులు ఇచ్చిన వారం అవుతామని తెలిపారు మరొక అతిధి శ్రీ శామ్యూల్ పాల్,మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ నాటే ప్రతి మొక్కను సంరక్షిచాలని ప్రకృతిని కాపాడితేనే మన భవిష్యత్తు సురక్షితం పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని ఇక్కడ నుండి మత్తు పదార్థాల నుండి విముక్తి పొందిన వారు రికవరీ వారియర్స్ మారి మరికొంతమందిని మార్చాలని చెప్పారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ గారు మాట్లాడుతూ చెట్టు మనకు నీడనిస్తుంది, గాలినిస్తుంది, జీవనాన్ని ఇస్తుంది. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి ప్రకృతికి తమ వంతు సేవ చేయాలి.మరొక అతిధి శ్రీ మాధవరపు నాగేశ్వరావు గారు ఉపాధ్యక్షులు తెలంగాణా రాష్ట్ర నేత్ర మరియు అవయవ దాన ట్రస్ట్ మాట్లాడుతూ ఈ దినోత్సవాన్ని 1972లో స్టాక్‌హోమ్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి మానవ పర్యావరణ సదస్సు అనంతరం ప్రారంభించారు. 1974 నుండి



జూన్ 5ను ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం వాతావరణ మార్పులు, అడవుల నరికివేత, కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాలు వంటి సమస్యలు పర్యావరణానికి తీవ్రమైన ముప్పుగా మారాయి. ఈ సమస్యలను తగ్గించడానికి ప్రతి వ్యక్తి మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీరు మరియు విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం వంటి చర్యలు చేపట్టాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు,పట్టణ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, 8వ వార్డు కౌన్సిలర్ శ్రీ యెన్నం కోటేశ్వరరావు, 1వ వార్డ్ కౌన్సిలర్ దోర్నాల శిరీష షేర్ సిబ్బంది మరియు బాధితులు పాల్గొని మొక్కలు నాటారు.

## తాటిగూడలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

బెల్లంపల్లి జూన్ 5 విజన్ ఆంధ్ర కాసిపేట మండలంలోని తాటిగూడ గ్రామపంచాయతీలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సర్పంచ్ మడావి వెంకటేష్ అధ్యక్షత మొక్కలు నాటారు అనంతరం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ రోజు నాటిన ప్రతి మొక్కను బిడ్డలా సంరక్షించి వృక్షాలుగా ఎదిగే వరకు కాపాడాలని పిలుపునిచ్చారు. గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని, తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుద్ధ్యాన్ని కాపాడాలని సూచించారు.

భూగర్భ జలాల పెంపు కోసం ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పచ్చని పర్యావరణమే భావితరాలకు అందించే



గొప్ప సంపద అని, తాటిగూడను హరిత గ్రామంగా తీర్చిదిద్దడంలో యువత, మహిళలు, గ్రామస్థులు భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక, ఉప సర్పంచ్ తమ్మినేడి విజయలక్ష్మి శ్యామ్‌శేఖర్, వార్డు సభ్యుడు మడావి దేవు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## హుస్నాబాద్ మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయి అవార్డు..

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 5 హైదరాబాద్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2026 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పురపాలక సంఘం ప్రతిష్టాత్మక బెస్ట్ మున్సిపాలిటీ ఇన్ వేస్ట్ మేనేజ్‌మెంట్" అవార్డును అందుకుంది. "క్లైమేట్ యాక్షన్" థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా హుస్నాబాద్ పురపాలక సంఘ చైర్‌పర్సన్ దండి లక్ష్మీ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, పర్యావరణ అధికారి రవికుమార్ అవార్డును స్వీకరించారు.పట్టణంలో ఘన వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రత,



పర్యావరణ పరిరక్షణ చర్యలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా అవార్డు అందుకోవడం హుస్నాబాద్ పట్టణానికి గర్వకారణమని, భవిష్యత్తులో మరింత మెరుగైన పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను చేపడతామని అధికారులు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## - రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి

చేవెళ్ల, జూన్ 05 (విజన్ ఆంధ్ర): పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, మొక్కల పెంపకం, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ ద్వారా మాత్రమే భావితరాలకు స్వచ్ఛమైన జీవన వాతావరణాన్ని అందించగలమని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు, అధికారులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... దేశంలో రోజురోజుకు పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి తీవ్ర ముప్పుగా మారుతోందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణహిత జీవన విధానాలను అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చెట్ల పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యత పరిరక్షించబడటంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణం అందుతుందని తెలిపారు. ప్రకృతి పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యమే కీలకమని, పర్యావరణ పరిరక్షణ ప్రజల చేతుల్లోనే ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న సర్పంచ్ బండారి నర్సింగం

## - పెద్దతూండ్ల పొలాల్లో చెలరేగిన మంటలు ఆర్పివేత

మల్హర్, జూన్ 5 విజన్ ఆంధ్ర : మండలంలోని పెద్దతూండ్ల గ్రామ శివారులోని పొలాలలో శుక్రవారం మధ్యాహ్నం అకస్మాత్తుగా భారీగా మంటలు చెలరేగాయి. విషయం తెలుసుకున్న సర్పంచ్ బండారి నర్సింగం వెంటనే స్పందించి, గ్రామస్తులతో కలిసి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. మంటలు అదుపులోకి రాకపోవడంతో ఆయన వెంటనే ఫైర్ ఇంజన్‌ను పిలిపించి ప్రమాదాన్ని తప్పించారు. ఈ సహాయక చర్యల్లో గ్రామస్తులు తాటికొండ కుమారస్వామి, కీర్తి రాములు, తొగరి సుధాకర్, జక్కుల రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు. సకాలంలో స్పందించిన సర్పంచ్‌ను, గ్రామస్తులను అందరూ అభినందించారు.

# మోత మోగిస్తున్న ప్రైవేట్ స్కూల్ ఫీజులు..!




- చదువు ఖరీదు...బోధన....?
- ఏడాదికేడాది ఫీజుల మోత
- చదువు కోసం అప్పులు... ఫీజుల కోసం తల్లిదండ్రుల అవస్థలు
- ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో వేలాది రూపాయల అదనపు భారం
- నియంత్రణ లేక ప్రైవేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యం..

కొత్తగూడెం బ్యూరో జూన్ 06(విజన్ ఆంధ్ర) : ఒకప్పుడు నాణ్యమైన విద్య కోసం ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయించిన తల్లిదండ్రులు, నేడు వాటి ఫీజుల భారం మోయలేక ఆవేదన చెందుతున్నారు. ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే ప్రైవేట్ పాఠశాలలు ఫీజులను పెంచడం ఆనవాయితీగా మారింది. గత ఏడాది చెల్లించిన ఫీజులతో పోలిస్తే ఈ ఏడాది వేల రూపాయల మేర పెంపు ఉండటంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

విద్యను హక్కుగా భావించాల్సిన పరిస్థితిలో, అది నేడు ఒక ఖరీదైన వస్తువుగా మారిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. చిన్న ఉద్యోగులు, కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులు, పెన్షనర్లు తమ పిల్లలకు మంచి విద్య అందించాలనే ఆశతో ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తుంటే, ప్రతి సంవత్సరం పెరుగుతున్న ఫీజులు వారి ఆర్థిక పరిస్థితిని కుదేలు చేస్తున్నాయి.

### ఫీజుల పేరిట భారీ వసూళ్లు

ట్యూషన్ ఫీజు, అడ్మిషన్ ఫీజు, రీ-అడ్మిషన్ ఫీజు, బిల్డింగ్ ఫండ్, కంప్యూటర్ ఫీజు, యాక్టివిటీ ఫీజు, ట్రాన్స్‌పోర్ట్ ఫీజు, పరీక్ష ఫీజు, ప్రత్యేక కార్యక్రమాల ఫీజు అంటూ అనేక రకాల పేర్లతో తల్లిదండ్రుల నుంచి భారీ మొత్తాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక విద్యార్థిపై ఏడాదికి లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి కొన్నిచోట్ల నెలకొంది.

పిల్లలు చదివే తరగతి పెరిగే కొద్దీ ఫీజులు కూడా భారీగా పెరుగుతుండటంతో ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలు ఉన్న కుటుంబాల పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. ఒకవైపు ఇంటి అద్దెలు, విద్యుత్ బిల్లులు, నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతుంటే, మరోవైపు విద్యా ఖర్చులు కూడా అమాంతం పెరగడం తల్లిదండ్రులకు తలకుమించిన భారంగా మారింది.

### పుస్తకాలు, యూనిఫాంల పేరుతో అదనపు దోపిడీ

ఫీజులతోనే ఆగకుండా పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు, షూస్, టైలు, బెల్టులు, స్కూల్ బ్యాగులు కూడా పాఠశాలలు సూచించిన దుకాణాల్లోనే కొనుగోలు చేయాలని కొన్ని విద్యాసంస్థలు ఒత్తిడి తెస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. మార్కెట్లో తక్కువ ధరలకు లభించే వస్తువులను అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోందని తల్లిదండ్రులు వాపోతున్నారు.

ఒకే తరగతి పుస్తకాల కోసం వేల రూపాయలు, యూనిఫాంల కోసం మరో కొన్ని వేల రూపాయలు ఖర్చు చేయాల్సి రావడం కుటుంబాలపై అదనపు భారాన్ని మోపుతోంది. ప్రతి ఏడాది కొత్త పుస్తకాలు, కొత్త యూనిఫాంలు తప్పనిసరి చేయడం వల్ల గతంలో కొనుగోలు చేసినవి ఉపయోగపడకుండా పోతున్నాయి.

### మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ప్రభావం

మధ్యతరగతి కుటుంబాలు ప్రస్తుతం అత్యంత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తే నాణ్యమైన విద్య అందుతుందా అనే సందేహం, ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తే ఫీజుల భారం అనే ద్వంద్వ సమస్యతో వారు సతమతమవుతున్నారు.

కొంతమంది తల్లిదండ్రులు అప్పులు చేసి ఫీజులు చెల్లిస్తుండగా, మరికొందరు బంగారం తాకట్టు పెట్టి పిల్లల చదువు కొనసాగిస్తున్నారు. ఇంకొందరు ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను మార్చే పరిస్థితికి చేరుకుంటున్నారు.

### నియంత్రణలో విఫలమవుతున్న వ్యవస్థ

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు చట్టాలు, నిబంధనలు ఉన్నప్పటికీ వాటి అమలులో లోపాలు కనిపిస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. ఫీజుల పెంపుపై పర్యవేక్షణ లేకపోవడం, తల్లిదండ్రుల ఫిర్యాదులపై తగిన చర్యలు లేకపోవడం వల్ల పాఠశాలలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

విద్యా శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, ఫీజుల పెంపుపై స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. పుస్తకాలు, యూనిఫాంల విక్రయాల్లో పారదర్శకత తీసుకురావాలని, అనధికారిక వసూళ్లను అరికట్టాలని కోరుతున్నారు.

### విద్య హక్కు.. వ్యాపారం కాదు

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యా రంగం వ్యాపార ధోరణిలో నడవడం ఆందోళన కలిగించే అంశమని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యను అందుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, విద్యను లాభార్జన సాధనంగా మార్చకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎంతటి త్యాగాలకైనా సిద్ధపడుతున్నా, అదే పరిస్థితిని ఆసరాగా చేసుకుని ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో అధిక వసూళ్లు చేయడం సమంజసం కాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.